నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శనివారం | 17 ఫిబ్రవరి 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 114
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi








అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం శుద్ధ సప్తమి ఉ.7.48, భరణి మ.2.20 వర్జ్యం రా.2.01 నుంచి మ.3.35
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.49 నుంచి 9.35 వరకు తిరిగి మ.12.38 నుంచి 1.24 వరకు





## రాజధాని ఫైల్స్ సినిమాపై అచ్చెన్నాయుడు స్పందన

రాజధాని ఫైల్స్ సినిమా ఒక సందేశాత్మకమైన సినిమా అని టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. రాష్ట్రం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూడాలని చెప్పారు. ఈరోజు ఆయన ఈ చిత్రాన్ని వీక్షించారు. అనంతరం సినిమాపై తన రివ్యూను ఇచ్చారు. సినిమా క్లైమాక్స్ ఈ సినిమాకు హైలైట్ అని చెప్పారు. గత ఐదేళ్లుగా జరుగుతున్న యథార్థ ఘటనలను, 1500 రోజులకు పైగా రాజధానీ కోసం అలుపెరగకుండా చేస్తున్న ఉద్యమాన్ని కేవలం 150 నిమిషాల వ్యవధిలో అద్భుతంగా చిత్రీకరించారని కొనియాడారు.

సినిమాలోని ఏదో ఒక పాత్రలో మనల్ని మనం ఊహించుకుంటామని చెప్పారు. ఏపీ భవిష్యత్తుకు ఏదో చేయాలని అనుకునే వారంతా ఈ సినిమాను కచ్చితంగా చూడాలని అన్నారు. ఈ సినిమాను చూసేలా మరో పది మందిని ప్రోత్సహించాలని చెప్పారు.

రాజధాని ఫైల్స్ చిత్రం ముఖ్యమంత్రి జగన్ ను కించపరిచేలా ఉందని ఏపీ హైకోర్టులో వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి పిటిషన్ వేశారు.

ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు సినిమా విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. చిత్రంలో అభ్యంతరకర సన్నివేశాలు లేవని హైకోర్టు తెలిపింది.

# జగన్ ఒక అవినీతి స్టార్

● విజయనగరంలో లోకేశ్ శంఖారావం ● జగన్ ఏ స్కీమ్ తెచ్చినా కుట్ర ఉంటుంది
● అమరావతి రైతులను ఇబ్బంది పెట్టారు ● వైవీ ఇప్పుడు హైదరాబాద్ రాజధాని అంటున్నారు
● జగన్..కుర్చీ ఇలా మడతపెట్టి సీటు లేకుండా చేస్తాం ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్




విజయనగరం జిల్లా నెల్లిమర్ల నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : పసువు సైన్యం, జనసైనికుల జోలికి వైసీపీ నేతలు వస్తే ఊరుకునేది లేదని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. శుక్రవారం విజయనగరం జిల్లా నెల్లిమర్లలో నిర్వహించిన శంఖారావం సభలో ఆయన మాట్లాడారు. మీరు చొక్కాలు మడతపెడితే మేం మీ కుర్చీ మడత పెట్టి సీటు లేకుండా చేస్తామని సీఎం జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎలా చేస్తామో చూపిస్తామంటూ ఓ కుర్చీని మడతపెట్టి చూపించారు. ఈ సమయంలో టీడీపీ , జనసేన కార్యకర్తల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. రాజధాని ఫైల్స్ సినిమా, రైతులంటే జగన్‌కు భయమేస్తోంది. ఆ సినిమా ప్రదర్శిస్తున్న థియేటర్ల వద్దకు పోలీసులను పంపారు. మూడు రాజధానులన్నారు. ఉత్తరాంధ్రలో ఒక్క ఇటుకైనా వేశారా? మూడు ముక్కలాట ఆడుతున్న వైసీపీకి ప్రజలే బుద్ధి చెబుతారు. మద్యపాన నిషేధం చేశాకే ఓటు అడుగుతానన్న జగన్ ఇప్పుడేం చెబుతారు? ఆ దుకాణాల వద్ద చర్చ పెట్టుకుందాం. అక్కడికి వచ్చేందుకు సిద్ధమా? ప్రభుత్వమే అధికారులను నియమించి టార్గెట్ పెడుతోంది. ఐదేళ్లుగా విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలు పెంచుకుంటూ వెళ్తున్నారు. ఈ ప్రభుత్వం సాక్షి క్యాలెండర్ తప్ప జాబ్ క్యాలెండర్ ఇచ్చిందా?యువత నిలదీస్తారని పరదాలు కట్టుకుని సీఎం తిరుగుతున్నారు. జగన్ అద్భుతమైన స్కామ్ స్టార్. ఎన్నికల ముందు ఇళ్లు కాదు ఏకంగా పట్టణాలు కడతామన్నారు. అధికారంలోకి వచ్చాక దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని లోకేశ్ విమర్శించారు.

జగన్ ఒక ప్యాలెస్ పిల్లి : టీడీపీ యువనేత నారా లోకేశ్ విజయనగరంలో శంఖారావం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ సీఎం జగన్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ ఒక ప్యాలెస్ పిల్లి అని ఎద్దేవా చేశారు. రాజధాని పేరుతో ఎన్నో జే టర్న్ లు తీసుకున్నారని విమర్శించారు. నాడు చంద్రబాబు పిలుపుతో అమరావతి రైతులు రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చారని, కానీ మూడు రాజధానులు అంటూ అమరావతి రైతులను జగన్ ఇబ్బందిపెట్టాడని అన్నారు. ఇప్పుడు వైవీ సుబ్బారెడ్డి హైదరాబాద్ రాజధానిగా ఉండాలని అంటున్నారని లోకేశ్ మండిపడ్డారు. యువతకు ఉద్యోగాలు ఇస్తానని జగన్ మోసం చేశాడని, యువతకు దొరక్కుండా పరదాలు కట్టుకుని తిరుగుతున్నాడని విమర్శించారు. జగన్ ఒక అవినీతి స్టార్. ఆయన ఏ స్కీమ్ తీసుకొచ్చినా దాని వెనుక కుట్ర ఉంటుంది. ఇళ్ల స్థలాల్లో శంకుస్థాపనల పేరిట రూ.2 వేల కోట్లు కొట్టేశాడు. భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తిచేస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. ప్రశ్నించిన టీడీపీ నేతలపై కేసులు పెడుతున్నారని, చంద్రబాబు నిప్పులా బతికిన వ్యక్తి అని లోకేశ్ స్పష్టం చేశారు. చంద్రబాబును చూస్తే అద్భుతమైన పరిశ్రమలు గుర్తొస్తాయని వివరించారు. జగన్ ను చూస్తే బూమ్ బూమ్ బ్రాండ్లు గుర్తొస్తాయని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో గెలిచేది టీడీపీ-జనసేన కూటమేనని, తాము అధికారంలోకి వస్తే ఏటా ప్రతి ఇంటికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని వెల్లడించారు.

నిరుద్యోగులు, టీచర్లను జగన్ మోసం చేశారు : ఏటా డీఎస్సీ నిర్వహిస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నారని డీఎస్సీ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. విజయనగరం శంఖారావం సభలో యువనేత లోకేష్ ను కలిసి తమ సమస్యలను ఏకరువు పెట్టారు. హామీ ఇచ్చిన విధంగా 23వేల పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించకుండా జగన్ రెడ్డి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా జాబ్ కేలండర్ విడుదల హామీపై మాటతప్పి మడమ తిప్పడంతో పాటు 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేస్తామని చెప్పి జగన్ మోసం చేశారన్నారు. డీఎస్సీ అభ్యర్థుల సమస్యలను సావధానంగా విన్న లోకేష్ టీడీపీ-జనసేన ప్రభుత్వంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గత టీడీపీ ప్రభుత్వంలో రెండు డీఎస్సీలు నిర్వహించి పెద్దఎత్తున ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేశామన్నారు. ఏపీపీఎస్సీ ద్వారా క్రమపద్ధతిలో జాబ్ నోటిఫికేషన్ లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. గత టీడీపీ ప్రభుత్వంలో 6 లక్షల ఉద్యోగాలు కల్పించామని, ఈ విషయాన్ని అసెంబ్లీలో స్వయంగా జగన్ అంగీకరించారని తెలిపారు.



### అమాయకులపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తేస్తాం



నెల్లిమర్ల నియోజకవర్గం రామతీర్థం శంఖారావం సభకు హాజరయ్యే ముందు రామతీర్థంలోని వైసిపి బాధితులు యువనేత నారా లోకేష్ ను కలిసి తమ బాధలను చెప్పుకున్నారు. మూడేళ్ల క్రితం రామతీర్థం గ్రామంలోని రాముడి విగ్రహానికి కొందరు అసాంఘికశక్తులు శిరచ్ఛేదం చేశారు. ఆ సంఘటనతో తీవ్రంగా కలత చెందిన టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఈ ఆలయాన్ని సందర్శించారు. ఆ సందర్భంగా రామతీర్థంలో నిర్వహించిన సమావేశానికి నాయకత్వం వహించిన సువ్వాడ రవిశేఖర్‌తో పాటు మరో తొమ్మిది మందిపై వైసిపి ఎంపి విజయసాయిరెడ్డిని హత్యచేసేందుకు ప్రయత్నించారంటూ తప్పుడు కేసులు బనాయించారు. అమాయకులైన స్థానిక నేతలను ఒక నెలపాటు జైలులో పెట్టారు. వారిలో ఒక బా ధి త ు డి న్న చిత్రహింసలకు గురిచేసి నేరాన్ని అంగీకరించేలా బలవంతం చేశారు. ఆ వ్యక్తి పోలీసుల చేతిలో దెబ్బలు తిన్న తర్వాత మూడు నెలల పాటు ఆసుపత్రిలో ఉండవలసి వచ్చిందని బాధితులు యువనేత లోకేష్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.

## ఏపీ పోలీసులు.. కండువా లేని వైసీపీ కార్యకర్తలు



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : సత్తెనపల్లిలో యూత్‌కాంగ్రెస్ నాయకులపై పోలీసులు, వైసీపీ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. పోలీసులు ఉన్నది ప్రజల కోసమా? లేక అధికార పార్టీ అడుగులకు మడుగులు ఒత్తడం కోసమా? అని ఎక్స్ (ట్విటర్) వేదికగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపితే బూట్లతో తొక్కిస్తారా? గొంతు పిసికి చంపాలని చూస్తారా? వైకాపా గూండాలను పక్కన పెట్టి మరీ దాడులు చేయిస్తారా? మీరు పోలీసులా లేక వైసీపీ కిరాయి మనుషులా? ఇష్టారాజ్యంగా కొట్టడానికి ఎవరిచ్చారు హక్కు? కండువా లేని వైసీపీ కార్యకర్తలు మన పోలీసులు. సత్తెనపల్లి ఘటనపై డీజీపీ వెంటనే స్పందించాలి. విచక్షణారహితంగా కొట్టిన పోలీసు సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## ఎవరు ఎంత గింజుకున్నా జనసేన-టీడీపీ ఓట్ షేర్ చీల్చలేరు




విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీలో ఎన్నికల వాతావరణం వాడీవేడిగా మారుతోంది. నాయకుల వ్యాఖ్యలు మరింత పదునెక్కుతున్నాయి. ఈ క్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. రేపటి ఎన్నికల్లో జనసేన-టీడీపీ క్యాడర్ ఓట్ల బదిలీ తథ్యం అని స్పష్టం చేశారు. టీడీపీ అభ్యర్థులు నిలబడిన చోట జనసేన కార్యకర్తలు ఓట్లు వేయరని.... జనసేన అభ్యర్థులు నిలబడిన చోట టీడీపీ సహకరించదని ప్రచారం జరుగుతోందని అన్నారు. రెండు పార్టీల శ్రేణులను అయోమయానికి గురిచేయడానికే ఇలాంటి ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఎవరేమనుకున్నా, ఎవరు ఎంత గింజుకున్నా జనసేన-టీడీపీ ఐక్య ఓట్ షేర్ ను చీల్చలేరని స్పష్టం చేశారు. పొత్తు విజయాన్ని అడ్డుకోలేరని నాగబాబు ధీమా వ్యక్తం చేశారు. ఈ దుర్మార్గ ప్రభుత్వాన్ని దించే క్రమంలో ఒక ఉమ్మడి భావజాలంతో పార్టీలు ముందుకెళుతున్నప్పుడు క్యాడర్ కానీ, వాళ్లకు ఓట్లేసే వాళ్లు కానీ కలిసివస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్డీయే కూటమిలోనూ, ఇండియా కూటమిలోనూ అనేక పార్టీలు ఉన్నాయని... ఎవరి ఓటు బ్యాంకు వారికి ఉంటుందని, ఓట్లు చీలే ప్రసక్తే లేదని నాగబాబు ఉద్ఘాటించారు. ఏపీలోనూ జనసేన, టీడీపీ పొత్తులో ఎలాంటి గందరగోళం లేదని అన్నారు.

## కుర్చీ సంగతి తర్వాత... నీ నాలుక మడతపడకుండా చూసుకో



నువ్వు చొక్కాలు మడతపెట్టి మా మీదకు వస్తానంటున్నావు... నువ్వు ఆ పని చేస్తే మేం కుర్చీ మడతపెట్టి నీకు సీటు లేకుండా చేస్తాం అంటూ సీఎం జగన్ ను ఉద్దేశించి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. అంతే కాదు, ఓ ఇనుప కుర్చీని స్వయంగా మడతపెట్టి చూపించారు. పసువు సైన్యం, జనసైనికుల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. నారా లోకేశ్ వ్యాఖ్యలపై వైసీపీ నేతలు మండిపడుతున్నారు. మంత్రి అంబటి రాంబాబు సోషల్ మీడియాలో కౌంటర్ ఇచ్చారు. కుర్చీ సంగతి తర్వాత... ముందు నీ నాలుక మడతపడకుండా చూసుకో బాబూ లోకేశ్ అంటూ ట్వీట్ చేశారు. ఇక్కడ ఉన్నది సింహాసనం... కుర్చీ కాదు మడతపెట్టడానికి అంటూ మరో ట్వీట్ లో పేర్కొన్నారు.

# టికెట్ రాలేదని ఎవరూ నిరుత్సాహపడవద్దు



● పార్టీని నమ్ముకున్నవారికి కచ్చితంగా న్యాయం చేస్తాం ● పొత్తులకు సహకరించిన నేతలకు అధికారంలోకి రాగానే ప్రాధాన్యమిస్తాం ● రా కదలిరా సభలు ముగిశాక మరో ప్రజాచైతన్య యాత్రకు శ్రీకారం ● పార్టీలో బీసీలకు ఎప్పుడూ ప్రాధాన్యం ● పొత్తులు ఉండడంతో అందరికీ టికెట్లు ఇవ్వలేమన్న చంద్రబాబు ● టీడీపీ నేతలతో చంద్రబాబు నాయుడు టెలీ కాన్ఫరెన్స్

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ నేతలతో శుక్రవారం సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. పొత్తులకు సహకరించే నేతలకు అధికారంలోకి రాగానే ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. పొత్తులు ఉన్నందున టికెట్ రాలేదని ఎవరూ నిరుత్సాహపడవద్దని సూచించారు. పార్టీని నమ్ముకున్న వారికి కచ్చితంగా గుర్తింపు, ప్రాధాన్యం ఉంటాయని చంద్రబాబు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. జగన్ తో విసిగిపోయిన వైసీపీ నేతలు టీడీపీలో చేరతామని అంటున్నారు. కానీ మంచివారు, పార్టీకి ఉపయోగపడతారనుకునే వాళ్లనే తీసుకుంటు న్నామని వెల్లడించారు. టీడీపీ నేతలు అలాంటి వారి చేరికలను ప్రోత్సహించాలని, వారితో కలిసి పనిచేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. రా కదలిరా సభలు ముగిశాక మరో ప్రజాచైతన్య యాత్రకు శ్రీకారం చుడుతున్నట్టు చెప్పారు. ఎన్నికలకు దాదావు 50 రోజులే ఉన్నందున ప్రతి ఒక్కరూ సీరియస్‌గా పనిచేయాలని స్పష్టం చేశారు. బీసీ సాధికార సభలకు మంచి స్పందన వచ్చిందని, ప్రతి నియోజకవర్గంలో బీసీ సాధికార సభలు నిర్వహించాలని అన్నారు. జగన్ మోసం చేశారనే భావన ప్రతి ఒక్క బీసీ వ్యక్తిలో ఉందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. బీసీల అభ్యున్నతి కోసమే ఏర్పడిన పార్టీ టీడీపీ.

## ఏపీ డీఎస్సీ నోటిఫికేషన్‌పై హైకోర్టులో అత్యవసర విచారణ

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖలోని టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ పై పిటిషన్ ను హైకోర్టు శుక్రవారం అత్యవసర విచారణకు స్వీకరించింది. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ లో బీఈడీ అభ్యర్థులు కూడా ఎస్జీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ నిర్ణయం సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధమని, ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని పది లక్షల మంది డీఎడ్ అభ్యర్థులు నష్టపోతారని కోర్టుకు తెలిపారు. దీనిని అడ్డుకోవాలని హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఎస్జీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కేవలం డీఎడ్ అభ్యర్థులకు మాత్రమే కల్పించాలని కోరారు. ఈ పిటిషన్ ను విచారణకు స్వీకరించిన హైకోర్టు.. సోమవారం అత్యవసర విచారణ జరుపుతామని పేర్కొంది. ఏపీ ప్రభుత్వం తప్పుల తడకగా నోటిఫికేషన్ విడుదల చేసి లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని పిటిషనర్ ఆరోపించారు.

# మన పిల్లలు ప్రపంచ స్థాయిలో పోటీపడాలి

● నాణ్యమైన విద్య ఒక హక్కు ● విద్యలో అంతర్జాతీయ ప్రమాణాలు ఉండాలి ● ఈ ప్రయాణం ఇక్కడితో ఆగిపోకూడదు ● ప్రతి అడుగులో విద్యలో నాణ్యత పెంచాలి ● సీఎం సమక్షంలో క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం, ప్రపంచస్థాయి వర్సిటీ కోర్సులను అందించే ప్రముఖ ఈలెర్నింగ్ ప్లాట్ ఫామ్ ఎడెక్స్‌ల మధ్య ఒప్పందం ● ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : మన పిల్లలు ప్రపంచస్థాయితో పోటీపడాలని అప్పుడే భవిష్యత్తు మారుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పునరుద్ఘాటించారు. ఉన్నత విద్యారంగంలో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. ప్రముఖ విద్యా పోర్టల్ ఎడ్క్స్‌తో శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ఏపీ విద్యాశాఖ ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ఎంవోయూకి సీఎం జగన్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ చదువుల చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యాయం. రైట్ టు ఎడ్యుకేషన్ అనేది పాత నినాదం. కానీ పిల్లలకు నాణ్యమైన విద్య అనేది హక్కు. ఇది ఇక కొత్త నినాదం అని అన్నారు. నాణ్యమైన విద్యను అదించడంలో మనం వెనకబడితే మిగతా వాళ్లు మనల్నిదాటి ముందుకు వెళ్లిపోతారని, ఈదేశంలో ఉన్నవారితోకాదు మన పోటీ. ప్రపంచంతో మనం పోటీపడుతున్నామన్నారు. మన పిల్లలు మెరుగైన ఉద్యోగాలు సాధించాలి. మంచి మంచి జీతాలు సంపాదించాలి. నాణ్యమైన విద్యద్వారానే ఇది సాధ్యం అన్నారు.

**విద్యలో అంతర్జాతీయ ప్రమాణాలు ఉండాలి :** ఇప్పుడు మనం చేస్తున్నది ఒక ప్రారంభం మాత్రమే. మనం నాటిన ఈ విత్తనం చెట్టై ప్రతిఫలాలు వచ్చేసరికి కొంత సమయం పట్టవచ్చు. ఉన్నత విద్యలో మనం వేసే అడుగులు ఫలాలు ఇవ్వాలంటే నాలుగైదు సంవత్సరాలు పట్టవచ్చు. మనం వేసిన ప్రతి అడుగు ఒకటో తరగతి పిల్లల దగ్గర నుంచి, మన ప్రాథమిక విద్య స్థాయి నుంచి సమూలంగా మార్చే కార్యక్రమాలు చేస్తున్నాం. మానవవనరులమీద పెట్టుబడి అనేది ఒక ప్రధానమైన కార్యక్రమంగా మన ప్రభుత్వం భావిస్తోంది. ప్రతి అడుగులోనూ చిత్తశుద్ధి, అంకితభావం చూపిస్తున్నాం అన్నారు. ప్రాథమికస్థాయి నుంచి విద్యలో జరుగుతున్న మార్పులు గమనిస్తే అక్కడ నుంచే అడుగులు పడుతున్నాయి. మొట్టమొదటిసారిగా ఇంగ్లిషు మీడియం స్కూళ్లు ఏర్పాటు చేశాం. గ్లోబల్ సిటిజెన్స్ కావాలంటే మనం మాట్లాడే భాషలో మార్పులు రావాలి. ప్రపంచస్థాయితో పోటీపడాలి. అలా చేయకపోతే మన భవిష్యత్తు మారదన్నారు. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లిషు మీడియం చేయడం నుంచి మొదలు, నాడు నేడుతో స్కూళ్ల రూపురేఖలు మార్చడం, పిల్లలను బడులకు తీసుకువచ్చే కార్యక్రమానికి స్ఫూర్తి కోసం అమ్మఒడి, గోరుముద్దతో మొదలు పెట్టాం. ఇంగ్లిషు మీడియంతో మొదలైన ప్రయాణం ఏకంగా రానున్న పది సంవత్సరాలకు, ఇవాళ ఒకటో తరగతి చదువుతున్న పిల్లవాడు పదోతరగతికి వచ్చేసరికి ఐబీ విద్యావిధానంలో బోధన అందించే దిశగా అడుగులు వేస్తున్నాం. ఐబీ వాళ్లతో ఎంఓయూ చేసుకున్నాం. వాళ్లు మన ఎస్‌సీఈఆర్టీలో భాగమై ఈ ఏడాది టీచర్లకు సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టి పెడతారు. ఈ ఏడాది టీచర్ల సామర్థ్యం పెంచడంపై దృష్టి పెట్టడంతో పాటు వచ్చే ఏడాది ఒకటో తరగతి, ఆ తర్వాత రెండో తరగతి ఇలా 2035 నాటికి ఏకంగా మన పిల్లలు ఐబీలో పరీక్షలు రాసే స్థాయికి మన పిల్లల చదువులను తీసుకునిపోతాం. 6వతరగతి నుంచి ప్రతి తరగతి గదిని డిజిటలైజ్ చేస్తూ ఐఎఫ్‌బీలను ప్రతి క్లాస్‌రూంలలో ఏర్పాటు చేస్తున్నాం. 8వతరగతి పిల్లలకు ట్యాబులు ఇచ్చి, పిల్లల చదువుల్లో వేగం పెంచుతూ సులభంగా అర్థం అయ్యేలా చేస్తున్నాం. బైజూస్ కంటెంట్‌ను అనుసంధానం చేశాం. బైలింగువల్ టెక్ట్స్‌బుక్స్ ఒక పేజీ ఇంగ్లిషు, ఒక పేజీ తెలుగులో ప్రతి ప్రభుత్వ స్కూళ్లో అందుబాటులోకి తెచ్చామన్నారు.

**ఈ ప్రయాణం ఇక్కడితో ఆగిపోకూడదు :** ఉన్నతవిద్యలో కూడా ఇవే అడుగులు వేస్తేనే మన పిల్లలు గ్లోబల్ సిటిజెన్స్‌గా తయారవుతారు. ప్రపంచంతో పోటీపడతారు. ఉన్నతవిద్యారంగం మీద ఈ ఐదు సంవత్సరాల మీద పెట్టిన ధ్యాస ఇంతకముందు ఎవరికీ ఊహకు కూడా అందని విధంగా ధ్యాసపెట్టి అడుగులు వేయించగలిగాం. మొట్ట మొదటిసారిగా పిల్లలు కచ్చితంగా చదవాలి. వారి చదువులకు పేదరికం అడ్డురాకూడని అడుగులు వేశాం. దీనికోసం పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చాం. ప్రతి ఏటా విద్యాసంవత్సరం జూన్ జూలై లోనూ, అలాగే విద్యాసంవత్సరం చివర్లో కూడా వసతి దీవెన అందిస్తున్నాం. ఉద్యోగాల సాధనే ధ్యేయంగా పాఠ్యప్రణాళికలో మార్పులు తీసుకువచ్చాం. దాదావు 30శాతం కోర్సులు స్కిల్ ఓరియెంటెడ్‌గా మార్పులు చెందాయి. మొట్టమొదటిసారిగా డిజిటల్ విద్యలో భాగంగా డిగ్రీలో కూడా బైలింగువల్ పాఠ్యపుస్తకాలు తీసుకువచ్చాం. తొలిసారిగా మూడేళ్ల కోర్సులో కూడా ఇంటర్న్‌షిప్ తప్పనిసరిగా చేస్తున్నాం. మూడేళ్ల కోర్సుతో పాటు ఇంకో ఏడాది హానర్స్‌డిగ్రీ ఇచ్చే విధంగా తీసుకువచ్చాం. తొలిసారిగా 400 పైగా బైలింగువల్ పాడ్‌క్యాస్టులు తీసుకువచ్చాం. రాష్ట్రంలో 18 యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న 3,295 పోస్టుల భర్తీ చేసే ప్రయత్నం వేగంగా జరుగుతుంది. ఇప్పటికే కోర్టు కేసులు అధిగమించి, నియామక ప్రక్రియ వేగంగా ముందుకు సాగుతోంది. 2019 నాటికి 257 ఉన్నత విద్యాసంస్థలు మాత్రమే న్యాక్ గుర్తింపు పొందగా ఈ రోజు రాష్ట్రంలో న్యాక్ గుర్తింపు పొందిన విద్యాసంస్థలు 437 ఉన్నాయన్నారు.

**ప్రతి అడుగులో విద్యలో నాణ్యత పెంచాలి :** దాదాపుగా 2వేలకు పైగా కోర్సులు మన పాఠ్యప్రణాళికలో వర్టికల్స్ కింద మన పిల్లలకు అందుబాటులోకి వస్తున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత కాలేజీలు ఎంఐటీ, ఎల్‌ఎస్‌ఈ, హార్వర్డ్ ఇంకా ప్రఖ్యాత కాలేజీల కోర్సులు కూడా దీని ద్వారా నేర్చుకోవచ్చు. వాళ్లు కోర్సులు ఆఫర్ చేసి బోధిస్తారు. మన పిల్లలు ఆన్‌లైన్‌లో వాళ్లతో ఇంటరాక్ట్ అయి డౌట్స్ క్లారిఫికేషన్స్ జరుగుతాయి. ఫైనల్‌గా పరీక్షలు జరుగుతాయి. క్రెడిట్స్ మన పాఠ్యప్రణాళికలో భాగం అవుతాయి. మనదగ్గర యూనివర్సిటీలలో అందుబాటులో లేని కోర్సులు కూడా వాళ్ల దగ్గర నేర్చుకునే అవకాశం ఉంటుంది.

## జగన్ వ్యాఖ్యలు, సాక్షి కథనంతో వాలంటీర్ల జీవితాలు రోడ్డున పడ్డాయి

వాలంటీర్లే తన సైన్యమని.. రాబోయే రోజుల్లో వాలంటీర్లే కాబోయే నాయకులని ఏపీ ముఖ్యమంత్రి జగన్ నిన్న వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ప్రతి వాలంటీర్ ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీకి, చంద్రబాబుకు వ్యతిరేకంగా ప్రచారం చేయాలని వాలంటీర్లకు జగన్ సూచించారు. ఈ నేపథ్యంలో టీడీపీ నేత బొండా ఉమా స్పందిస్తూ... వాలంటీర్లు ప్రజా సేవకులంటూ జగన్ ఇంత వరకు చెప్పిన వ్యాఖ్యలన్నీ అబద్ధాలని తేలిపోయిందని చెప్పారు. జగన్ నిజ స్వరూపం నిన్నటితో బయటపడిందని అన్నారు. వాలంటీర్లు వైసీపీ కోసం పని చేస్తున్న వ్యక్తులని జగన్ చెప్పారని అన్నారు. ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటున్న వాలంటీర్లు వైసీపీకి అనుకూలంగా పని చేస్తున్నారని చెప్పారు. వాలంటీర్లు వైసీపీ సైన్యమైనప్పుడు... ఏ చట్టం ప్రకారం గత ఐదేళ్లుగా వాలంటీర్లకు రూ. 9,663 కోట్లు దోచి పెట్టారని ప్రశ్నించారు. వాలంటీర్లు భవిష్యత్తు వైసీపీ నేతలని సాక్షి పత్రికలో కథనం వచ్చిందని... ఈ కథనంతో వాలంటీర్ల బతుకులు రోడ్డున పడినట్టేనని చెప్పారు. ఏ రాజ్యాంగం ప్రకారం వాలంటీర్లకు శిక్షణ ఇచ్చి, వారిని ప్రజల్లోకి పంపి వైసీపీ కోసం జగన్ పని చేయించుకున్నారని ఉమా ప్రశ్నించారు. వాలంటీర్లు వైసీపీ నాయకులైనప్పుడు... రాబోయే టీడీపీ ప్రభుత్వం వారిని ఎందుకు రెగ్యులరైజ్ చేసి, వారి వేతనాలు పెంచాలని అన్నారు. జగన్ వ్యాఖ్యలు, సాక్షి కథనంపై ఈసీ వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. వాలంటీర్లకు దోచి పెట్టిన రూ. 9,663 కోట్ల సొమ్మును జగన్ నుంచే రాబట్టాలని అన్నారు.




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com





visit us @ http://epaper.suryaa.com
శనివారం | 17 ఫిబ్రవరి 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 114
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం శుద్ధ అష్టమి మ.1.19, కృత్తిక మ.1.41 వర్జ్యం తె.5.31 నుంచి
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం ఉ.8.02 నుంచి 11.07 వరకు

## రైతులకు మేలు చేసే
# పథకాలు మావి

● అన్నదాతలకు బ్యాంకులు రుణాలపై మాది గ్యారెంటీ
● ఆర్టికల్ 370 రద్దుకు దశాబ్దాల పాటు కాంగ్రెస్ అడ్డంకులు
● గత 10 ఏళ్లలో ఎన్నో నూతన శిఖరాలను అధిరోహించిన భారత్
● దేశాన్ని మూడో ఆర్థిక శక్తిగా అభివృద్ధి చేసేందుకు మీ ఆశీస్సులు ఇవ్వండి ● హరియాణా పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ

హర్యానా.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం హరియాణాలో పర్యటించారు. రేవాడీలోని ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేసిన ప్రధాని.. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. రైతులకు మేలు చేసే పథకాలపై మా ప్రభుత్వం పని చేస్తోంది. గతంలో అన్నదాతలకు బ్యాంకులు రుణాలు ఇచ్చేవి కాదు. కానీ దానిపై మేం వారికి గ్యారంటీ ఇచ్చాం అని మోదీ తెలిపారు. రైతుల ఆందోళన కొనసాగుతున్న వేళ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



6లో

## పింగళి వెంకయ్య సేవలు
# చిరస్మరణీయం

● దేశ ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిఉంటారు
● చారిత్రక జగ్గయ్యపేట ప్రాంతంలో 150 అడుగుల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినందుకు చాలా సంతోషంగా ఉంది
● రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్



7లో

భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య సేవలు చిరస్మరణీయమని, దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డు, విష్ణుప్రియనగర్ తిరంగా పార్కులో శుక్రవారం జరిగిన 150 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



5లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు

● 376 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
● 130 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
● 4.79 శాతం పెరిగిన విప్రో షేరు విలువ

## రష్యా ఉపగ్రహ విధ్వంసక ఆయుధాన్ని తయారు చేస్తోంది

● తమకి స్పష్టమైన సమాచారం ఉందన్న అమెరికా ● దిగువ కక్ష్యలో ఉండే వ్యోమగాములకు సైతం ప్రమాదకరమని ఆందోళన



6లో

## సర్కార్‌కు సవాలే



9లో

● అప్పుల ఊబిలో రాష్ట్ర సర్కార్ ● ఆరు గ్యారంటీలు అమలుకు నోచుకునేదెప్పుడు ● 100 రోజుల్లో పథకాలన్నింటినీ అమలు చేస్తామని ఎన్నికలకు ముందు ప్రకటన

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మన పిల్లలు ప్రపంచ స్థాయిలో పోటీపడాలి

● నాణ్యమైన విద్య ఒక హక్కు ● విద్యలో అంతర్జాతీయ ప్రమాణాలు ఉండాలి ● ఈ ప్రయాణం ఇక్కడితో ఆగిపోకూడదు ● ప్రతి అడుగులో విద్యలో నాణ్యత పెంచాలి ● ఏపీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



2లో

# అసెంబ్లీలో కులగణన

## తీర్మానానికి తెలంగాణ సభ ఆమోదం


● తీర్మానాన్ని ప్రవేశపెట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్ ● స్వాగతించిన అధికార, ప్రతిపక్ష పార్టీలు ● కెసిఆర్ సర్కార్ బండారాన్ని బయటపెడతామని ప్రకటించిన మంత్రి ● ఇన్ని రోజులు కాలయాపన చేశారని ఆరోపణ ● చట్టబద్ధత లేకుంటే ఏమి లాభం అని ప్రశ్నించిన కేటీఆర్

కులగణన తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దశాబ్దాలుగా కొన్ని సంవత్సరాలుగా వాయిదా పడుతూ వస్తున్న దీనికి సంబంధించి ఎట్టకేలకు అడుగు ముందుకు పడింది.

వివరాలు-9లో



## 500 వికెట్లతో
# అశ్విన్ రికార్డు



● రాజ్ కోట్‌లో టీమిండియా-ఇంగ్లండ్ మూడో టెస్టు
● ఇంగ్లండ్ ఓపెనర్ జాక్ క్రాలీని అవుట్ చేసిన అశ్విన్

## అంతా ఇంతే!




ప్రారంభం అయ్యేది 'యాత్ర సినిమా 3' నా సార్

## జగన్ ఒక
# అవినీతి స్టార్

● విజయనగరంలో లోకేశ్ శంఖారావం ● జగన్ ఏ స్కీమ్ తెచ్చినా కుట్ర ఉంటుంది
● అమరావతి రైతులను ఇబ్బంది పెట్టారు ● వైపీ ఇప్పుడు హైదరాబాద్ రాజధాని అంటున్నారు
● జగన్..కుర్చీ ఇలా మడతపెట్టి సీటు లేకుండా చేస్తాం ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్



2లో

## ఏపీ డీఎస్సీ నోటిఫికేషన్‌పై హైకోర్టులో విచారణ




2లో

● ఎస్జీటీ పోస్టులకు బీఈడీ అభ్యర్థులను అనుమతించడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్
● సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధమన్న న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ ● డీఎడ్ అభ్యర్థులు నష్టపోతున్నారని వాదనలు

## టికెట్ రాలేదని ఎవరూ
# నిరుత్సాహపడవద్దు

● పార్టీని నమ్ముకున్నవారికి కచ్చితంగా న్యాయం చేస్తాం
● పొత్తులకు సహకరించిన నేతలకు అధికారంలోకి రాగానే ప్రాధాన్యమిస్తాం ● రా కదలిరా సభలు ముగిశాక మరో ప్రజాచైతన్య యాత్రకు శ్రీకారం ● టీడీపీ నేతలతో చంద్రబాబు నాయుడు టెలీ కాన్ఫరెన్స్

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ నేతలతో శుక్రవారం సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. పొత్తులకు సహకరించే నేతలకు అధికారంలోకి రాగానే ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు.



2లో

# ఉచ్చులోకి లాగేస్తున్న సాంకేతిక విప్లవం

సామాజిక మాధ్యమం. ఇదో సాంకేతిక విప్లవం. దీనిని సక్రమంగా వినియోగిస్తే పనులు సుఖవంతంగా సాగుతాయి. దీనివల్ల ఎంత ఉపయోగం ఉందో అంతేస్థాయిలో దుష్పరిమాణాలున్నాయి. నేడు ఒక సమాచారం విశ్వవ్యాప్తం అయ్యేందుకు సోషల్ మీడియా ప్రధాన సాధనంగా మారిపోయింది. అన్ని రంగాల వ్యక్తులకు ఇది నేడు సుపరిచతమైంది. పదేళ్ల ప్రాయం నుంచి పండు ముదుసలి వరకు సోషల్ మీడియా వినియోగించని వ్యక్తులు లేరంటే అతిసయోక్తి కాదు. ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టా గ్రాం, ఎక్స్ లాంటివి అధికంగా వినియోగిస్తూ ఫలితాలు పొందుతున్నారు. స్నేహితుల మధ్యగానీ, బంధువులు, సమూహంగా ఏర్పడి సోషల్ మీడియాలో చక్కెర్లు కొడుతున్నారు. యువతకి సోషల్ మీడియా అనేది లేకపోతే శరీరంలో అవయవాలు లేనంతగా అల్లాడిపోతున్నారు. ఉరుకు పరుగులు జీవితంలో చేతిలో ఫోనే తల్లిదండ్రులు, బంధు మిత్రులుగా మారిపోయింది. ప్రస్తుతం అండ్రాయిడ్ ఫోన్ లేకపోతే ప్రపంచం ఏమైపోతుందో తెలిసే పరిస్థితి లేదు. అనుకున్న పనులు సులభం కావడం, ఇంటి వద్ద నుంచే బిల్లులు చెల్లింపు, వ్యాపార లావాదేవీలు నిర్వహించడం వంటివి సత్ఫలితాలిస్తున్నాయి. అయితే ఇదంతా నాణేనికి ఒక వైపు మాత్రమే. మరోవైపు మాత్రం సోషల్ మీడియా అధిక వినియోగం వల్ల మానసిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఎక్కువ సమయం సామాజిక మాధ్యమంలో ఉండటం వల్ల విపరీతార్థాలు సంభవించే ప్రమాదం ఉందని వెల్లడిస్తున్నారు మానసిక నిపుణులు. ఈ విప్లవంతో అందరికీ సోషల్ మీడియాలో అకౌంట్ ఉండడం సర్వసాధారణమై పోయింది. దశాబ్ధకాలంగా వయస్సుతో సంబంధం లేకుండా చాలా మంది సోషల్ మీడియాకు ఎడిక్ట్ అయిపోతున్నారు. ఉదయం మేల్కొన్నప్పటి నుంచి నుంచి రాత్రి నిద్రించే సమయం వరకూ సెల్ ఫోన్ చేతిలో లేకపోతే నిద్ర పట్టని వారెందరో ఉన్నారు. రోజులో గంటలపాటు దానితో స్నేహం. రోజులో ఎన్నో గంటల పాటు ఈ ప్రపంచంలో గడపడమే ప్రపంచంగా బ్రతుకుతున్నవారూ పెరిగిపోతున్నారు. టిఫిన్, భోజనం చేసే సమయల్లోనూ సోషల్ మీడియా వినియోగించడంతో బిజీ అయిపోయారు. ఫోన్ వినియోగం వల్ల దుష్పరిమాణాలు ఒక ఎత్తయితే అందులోనూ సోషల్ మీడియా వినియోగం మరింత ప్రమాదమని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. విషయంలో వారు కీలక విషయాలు చెబుతున్నారు. సోషల్ మీడియాలో చేసే పోస్టులను అదేపనిగా చూడడం వల్ల ఆత్మన్యూనత, అభద్రత భావం వంటి మానసిక సమస్యలు వస్తున్నాయని చెబుతున్నారు. విపరీతంగా సోషల్ మీడియాలోనే గడపడం వల్ల ఇతరులు చేసే కార్యక్రమాలు తామెందుకు చేయలేకపోతున్నామని అభద్రతా భావం పెరిగిపోయే ప్రమాదం పొంచి ఉంది. దీనినే నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇదే సమయంలో సోషల్ మీడియాలో ఉండేదంతా నిజమేనన్న భావనలో కొంతమంది తమను తాము తక్కువ చేసుకుంటున్నారని మానసిక నిపుణులు చెబుతున్నారు. దీనిపై తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనంలో సోషల్ మీడియా అనేది వ్యక్తి మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని తేలిందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో భాగంగా జర్మన్ సెంటర్ ఫర్ మెంటల్ హెల్త్, రూర్ వర్సిటీకి చెందిన పరిశోధకులు చేపట్టిన అధ్యయనంలో సోషల్ మీడియా వాడకాన్ని ఎంత తగ్గిస్తే, మానసిక ఆరోగ్యం అంత మెరుగుపడుతుందని తేలిందని తెలుస్తుంది. సోషల్ మీడియా వాడకాన్ని ఎంతగా తగ్గిస్తే, అంతగా మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని.. రోజులో కనీసం గంటపాటైనా సోషల్ మీడియా వాడకాన్ని తగ్గించుకుంటే చాలా మంచిదని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీనిద్వారా పనిపై ఏకాగ్రత పెరగడంతో పాటు, చేసే పనిలో సంతృప్తి దక్కుతుందని పరిశోధకులు చెబుతున్నారు. తాజాగా బిహేవియర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ' జర్నల్ లో ప్రచురితమైన ఈ అధ్యయనం కోసం సుమారు 166 మందిని ఎంపికచేసి పరిశీలించారంట నిపుణులు. ఇందులో భాగంగా ఎంపిక చేసుకున్నవారిలో సగం మందిని ఒక గ్రూప్ గా చేసి వారిని సోషల్ మీడియా వాడకం గంటపాటు తగ్గించమని చెప్పగా మిగిలిన సగం మందిని యథావిధిగా వాడమని చెప్పారట. ఈ సమయంలో పరిశోధనకు ముందు, పరిశోధన తర్వాత ఆ సభ్యులను కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానాలు సేకరించారు. ఈ సమయంలో వీరిలో సోషల్ మీడియా వాడకాన్ని తగ్గించిన గ్రూప్ సభ్యులు తమ మానసిక ఆరోగ్యం మెరుగుపడిందని, ఉద్యోగంలో సంతృప్తి ఉందని చెప్పారట. దీంతో సోషల్ మీడియా వాడకాన్ని తగ్గిస్తే మానసిక ఆరోగ్యం బాగుంటుందని నిపుణులు చెబుతున్నారు. సోషల్ మీడియాలో పోస్టు చేసే విషయాలను యూజర్లు మనస్సులో పెట్టుకుని యువత చదువుపై ఏకాగ్రత కోల్పోతున్నారు. వ్యాపారులు అందులో రాణించలేకపోతున్నారు. సామాజిక మాధ్యమాల ఉచ్చు నుంచి బయటపడాలంటే యువత ఆలోచనల్లో మార్పు రావాలి. రోజు ఏదో సమయంలో కుటుంబ సభ్యుల కోసం కనీసం రెండు మూడు గంటలుపాటు కేటాయించాలి. సరదాగా గడపాలి. తమ చేతిలో ఫోన్ ఉన్నదనే విషయాన్ని మరచిపోవాలి. కుటుంబ బంధాలకు విలువివ్వాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఏదో ఒక అంశంపై ఏకాగ్రత కలిగి ఉండాలి. సోషల్ మీడియా అనే వ్యామోహం క్షణికం అని గుర్తించి తమకు చెందిన విషయాల గురించే దానిని ఉపయోగించాలి. ఫోన్ కంటే స్నేహితులను నేరుగా కలిసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలి. అప్పుడే బంధాలు బలపడతాయి. సోషల్ మీడియా నుంచి ఒకేసారి బయట పడాలంటే కొంచెం కష్టమైనదే. దానికోసం ముందు మానసికంగా సిద్ధపడాలి. ఉపయోగం లేనివాటి కోసం పదేపదే నెట్‌లో పరిశీలించకుండా జాగ్రత్త పడాలి. కేవలం ఫోన్ మాట్లాడేందుకు ఉన్నదనుకోవాలి. క్రమంగా దీనిపైనుంచి మనసు మళ్లి నిత్యజీవితంలో ప్రవేశించే అవకాశం ఉంది. లేకపోతే ఆరోగ్యపరంగా అనేక రుగ్మతలు ఎదుర్కొనే ప్రమాదం ఉంది.

# ఇదీ జగన్ మార్క్ 'సామాజిక సాధికారత'

■ పార్టీలోను, ప్రభుత్వంలోను ఇద్దరు, ముగ్గురు అగ్రకుల నేతల పెత్తనం ■ బీసీలకు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకుఏనాడూ దక్కని సముచిత గౌరవం ■ సుదీర్ఘమైన రాజకీయ అనుభవం కలిగిన వంగా గీతకు దక్కని అవకాశం ■ పార్లమెంట్‌లో అనేక కమిటీలలో విజయసాయిరెడ్డికి మాత్రమే చాన్స్ ■ ఇన్ని పదవులు, ఇంత అధికారం మొత్తం ఒకరికేనా అని అడగొద్దు ■ వ్యవస్థలన్నిటా సిఎం జగన్ సొంత సామాజికవర్గం ■ పార్టీ కార్యక్రమాలలో సుశిక్షితుడైన కార్యకర్తగా చేతులు గట్టుకొని హాజరయ్యే సభాపతి





సి. రామచంద్రయ్య,
శాసనమండలి సభ్యులు
ఆంధ్రప్రదేశ్ శాసన మండలి

'సామాజిక సాధికారత' అనే ముసుగు తగిలించుకొని బడుగుబల హీన వర్గాలకు చెందిన ప్రజాప్రతినిధుల్ని, పార్టీ నేతల్ని తోలుబొ మ్మలుగా, కీలుబొమ్మలుగా చేసి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఐదేళ్లుగా ఆడుతున్న నాటకం రక్తికట్టలేక అభాసుపాలవుతోంది. పార్టీలోను, ప్రభుత్వంలోను ఇద్దరు, ముగ్గురు అగ్రకుల నేతలు చేస్తున్న పెత్తనం చూసినపుడు వీరికి బడుగుల మీద ఉన్నది నిజమైన ప్రేమా? లేక వారి ఓటు బ్యాంకుపై ఉన్న ప్రేమా? అన్నది అర్థం అవుతుంది. ప్రతి చోట, ప్రతి అంశంపై వారి ఆధిపత్యం ప్రస్ఫుటంగా కనిపిస్తుంటే ప్రభుత్వంలో 'సామాజిక సాధికారత' అన్నది వాస్తవం కాదని అది కేవలం ఓ బూటకపు నినాదం మాత్రమే నని ప్రజలు అర్థం చేసుకోగలరు. ఆ పార్టీలో బీసీలకు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సముచిత గౌరవం దక్కతోందన్న భావన ఏమాత్రం కలగదు. నేతిబీరలో నెయ్యి ఎంత ఉంటుందో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో, ఆ పార్టీ ప్రభుత్వంలో అంతే ఉందని చెప్పడానికి ఉదాహరణలు కోకొల్లలుగా కనిపిస్తాయి.

దేశంలో అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంట్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటరీ పార్టీ నేతగా వి.విజయ సాయిరెడ్డి వ్యవహరిస్తున్నారు. ఆయన రాజ్యసభలో తమ పార్టీకి ఫ్లోర్ లీడర్. లోక్సభలో పార్టీ ఫ్లోర్ లీడర్గా పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ఉన్నారు. నిజానికి వీరిద్దరికంటే సుదీర్ఘమైన రాజకీయ అనుభవం కలిగి జడ్పీ చైర్మన్, రాజ్యసభ సభ్యురాలిగా, శాసనసభ సభ్యురాలిగా పనిచేసి ప్రస్థుతం లోక్సభ సభ్యురాలుగా ఉన్న వంగా గీతకు అవకాశం కల్పించాలి. కానీ, ఆమె పేరు చివర్న రెండు అక్షరాలు లేకపోవడం బహుశ ఆమెకు మైనస్సయ్యిందనుకోవచ్చు. రాజ్యసభ ఫ్లోర్లీడర్, పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్న విజయసాయిరెడ్డికి ఇంకా అనేక పదవులు ఉన్నాయి. కేంద్రంలోని ట్రాన్స్పోర్ట్, టూరిజం, కల్చరల్కు సంబంధించిన స్టాండింగ్ కమిటీకి ఆయన చైర్మన్. అంతకుముందు కామర్స్ స్టాండింగ్ కమిటీకి చైర్మన్ గా ఉన్నారు. అంతేకాదు.. వరుసగా 3సార్లు వైస్ చైర్మన్ పర్సన్స్ ప్యానెల్కు నామినేట్ కాబడ్డారు. రాజ్యసభ బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఆయన సభ్యుడు. మరోపక్క పార్టీకి ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 4 జిల్లాలకు పార్టీ రీజనల్ కోఆర్డినేటర్. కేంద్ర పెద్దల్ని కలవాలన్నా, ఢిల్లీలో మీడియా సమావేశాలు జరగాలన్నా ఆయన కనుసన్నలలో జరగాల్సిందే. వేరొక ఎంపీకి అవకాశం దక్కదు. ఇన్ని పదవులు, ఇంత అధికారం మొత్తం ఒకరికేనా అని అడగొద్దు. ఇదంతా వైఎస్సార్ మార్క్ సామాజిక సాధికారతలో ఓ భాగం అని నమ్మాలి.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అన్ని కులాలకు ప్రత్యేకించి బలహీన వర్గాలకు ప్రాతినిధ్యం, భాగస్వామ్యం లేదని చెప్పడానికి మరొక ఉదా హరణ.. రీజనల్ కోఆర్డినేటర్ల నియామక ప్రక్రియ. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా 4 ఏళ్ల పాటు పనిచేసిన వై.వి. సుబ్బారెడ్డిని ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ కోఆర్డినేటర్గా నియమించారు. ఉభయ గోదావరి జిల్లాలకు పెద్దిరెడ్డి మిధున్రెడ్డిబీ కృష్ణా, గుంటూరు జిల్లాలకు ఆయోధ్యరామిరెడ్డిబీ ప్రకాశం, నెల్లూరు, కర్నూలు జిల్లాలకు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిబీ మిగిలిన అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాలకు సజ్జల రామకృష్ణారెడ్డిని వేశారు. అంటే, రాష్ట్రంలోని అన్ని జిల్లాలను అస్మదీయులే గుప్పిట్లో పెట్టుకొన్నారు. అక్కడి పార్టీలో బడుగుబలహీన వర్గాల ప్రజాప్రతినిధులందరూ వీరి ఆదేశాలను పాటించాల్సిందే. అసెంబ్లీ స్పీకర్ గా ఉన్న వ్యక్తి బలహీన వర్గాలకు చెందిన వారే అయినా.. పార్టీ కార్యక్రమాలలో సుశిక్షితుడైన కార్యకర్తగా చేతులు గట్టుకొని హాజరవుతుంటారు. ఉన్నత స్థానాన్ని దిగజార్చవద్దని పార్టీ ఆయనకు చెప్పదు. స్వతంత్రంగా వ్యవహరించలేని బలహీనత ఆయనది. గతంలో బలహీన వర్గాలకే చెందిన జీఎంసీ బాలయోగి లోక్సభ స్పీకర్గా ఉన్నప్పుడు గానీ, ఆ తర్వాత రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్లుగా ఉన్న శ్రీ యనమల రామకృష్ణుడు, ఆ తర్వాత శ్రీమతి ప్రతిభా భారతిగానీ ఎన్నడూ పార్టీ కార్యక్రమా లలో పాల్గొనలేదు. పార్టీ సమావేశాలకు రమ్మని తెలుగుదేశం వారిని ఆదేశించలేదు. స్వతంత్రంగా వ్యవహరిస్తే ఎక్కడ పార్టీ పెద్దల ఆగ్రహానికి లోనుకావాల్సి వస్తుందేమోనన్న భయం ఇప్పుడు అత్యున్నత పదవుల్లో ఉన్న వైఎస్సార్సీపీ బలహీన వర్గాల నేతలలో ఉన్నదంటే.. ఆ పార్టీలో వ్రేళూనుకొన్న ఫ్యూడల్ భావజాలం ఎలాంటిదో అర్థం అవుతుంది. ఇక, కీలకమైన ప్రభుత్వ యంత్రాంగంలోని పదవులను 'నవ్వి పోదురుగాక నాకేటిసిగ్గు' అన్నట్లు తన సొంత సామాజికవర్గంతో ముఖ్యమంత్రి జగన్ నింపి వేయడం అగ్రకుల దురంహంకారానికి, సామాజిక అన్యాయానికి అద్దం పడుతుందే గానీ సామాజిక న్యాయం ప్రతిబింబించదు. ఛీఫ్ సెక్రటరీ, డిజిపీలుగా ఒకే సామాజిక వర్గానికి చెందినవారు ఉండటం బహుశ దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలోనూ చూడలేము. కలియుగ దైవంగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి చైర్మన్, ఈవోలు సొంత సామాజిక వర్గంవారే. రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలో 10 కి ఉపకుల పతులు సొంత సామాజిక వర్గంవారే. రాష్ట్రస్థాయిలో 55 మంది సలహాదార్లు ఉంటే అందులో 27 మంది తమవారే. మొత్తం 1082 నామినేటెడ్ పదవులలో 671 మంది సొంత కులపోల్లేను కూర్చో బెట్టారు. అసెంబ్లీ, కౌన్సిల్లలో 8 మంది విప్లు ఉంటే అందులో 4గురు సొంత సామాజిక వర్గం వారే. ప్రభుత్వ న్యాయవాదులు, యూనివ ర్సిటీ ఈసీ సభ్యులు, వివిధ కమిటీల చైర్మన్లు, సభ్యులు.. ఈ విధంగా అన్ని రంగాలలో కనిష్టంగా 31% నుంచి గరిష్టంగా 75% మేర సొంత కులస్థులకు పీటలు వేసిన వ్యక్తి తనది సామాజిక సాధికారత ప్రభుత్వం అంటే ఎవరైనా నమ్ముతారా? రాష్ట్రమంత్రి వర్గంలో బలహీన వర్గాలకు పెద్ద సంఖ్యలో చోటు కల్పించామని చెప్పుకోవడమేగానీ.. సదరు బలహీన వర్గాలకు చెం దిన మంత్రులు ఏనాడైనా ప్రజల ముందుకొచ్చి మాట్లాడిన సందర్భం ఒక్కటైనా ఉన్నదా? ముఖ్యమంత్రి పదవి తర్వాత రెండోస్థానంగా భావించే హోంశాఖకు తొలుత ఓ దళిత మహిళకు అవకాశం కల్పిం చారు. రెండున్నరేళ్లు కాగానే ఆమెను తొలగించి మరొక దళిత మహిళను ఆ స్థానంలో కూర్చోబెట్టారు. వీరిరువురిలో ఏ ఒక్కరైనా ఏ సందర్భంలోనైనా రాష్ట్రంలో శాంతిభద్రతలపై సంబంధింత పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించినట్లు మీడి యాలో వార్తలు రావడం చూశామా? గౌరవనీయులైన దళిత మహి ళల్ని చిన్నచూపు చూస్తూ.. వారి శాఖలపై ముఖ్య సలహాదారు పెత్తనం చేస్తున్న విషయం బహిరంగ రహస్యమే.

బలహీన వర్గాలను సాధికారుల్ని చేయడం అంటే.. కొన్ని పదవులలో వారిని కూర్చోబెట్టి.. అగ్రవర్ణాల వారు వారి నెత్తిమీదకెక్కి పెత్తనం చేయడం కాదు.. వారిని రాజకీయంగా బలోపేతం చేయడమే. సామాజిక సాధికారత అంటే వెంటనే గుర్తొచ్చేది ఎన్టీఆరే. ఎన్టీఆర్ బీసీలను, మహిళలను సాధికారులను చేయడానికి స్థానిక సంస్థలలో తొలిసారిగా రిజర్వేషన్లు కల్పించడం మొదలుకొని అన్నింటా వారికి సముచిత భాగస్వామ్యం అందించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల శ్రేయస్సే ధ్యేయంగా పరిపాలన సాగించడం వల్లనే తెలుగునాట అన్ని ప్రాంతాల్లోని బలహీన వర్గాలు అంతకుముందుకంటే అన్ని రంగాలలో ఎంతో మెరుగయ్యారు. చంద్రబాబునాయుడు తన పాలనలో స్వయంసహాయక సంఘాల వంటి విప్లవాత్మక పథకాలతో గ్రామీణ ప్రాంత అణగారిన వర్గాల మహిళలను సాధికారత దిశగా నడిపించారు. యువత సాధికారతకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ఎనలేని ప్రాధాన్యం కల్పించారు. బలహీన వర్గాల నాయకత్వాన్ని అన్ని దశలలో చంద్రబాబునాయుడు ప్రోత్సహించినట్లుగా మరేఇతర నాయ కుడు చేయలేదు. ఎన్.టి.రామారావు, ఆ తర్వాత చంద్ర బాబునాయుడులు ముఖ్యమంత్రులుగా ఉండగా మహేంద్రనాథ్, శ్రీమతి ప్రతిభా భారతి, యనమల రామకృష్ణుడు, దేవేందర్ గౌడ్ వంటి ఎంతోమంది బలహీన వర్గాలకు చెందిన వారు తమ శాఖలను సమర్ధవంతంగా నిర్వహించి తమదైన ముద్రవేసి చరిత్రలో నిలిచి పోయారు. తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీనేతగా సుదీర్ఘకాలం పని చేసిన కింజరాపు ఎర్రంనాయుడు జాతీయ రాజకీయాలలో రాణిం చగలిగారంటే, అందుకు కారణం తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ప్రోత్సాహమే! ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గత ఐదేళ్లుగా చెబుతున్న 'సామాజిక సాధికారత' కేవలం మంచు తెరలాంటి ముసుగు మాత్రమే. ప్రజలను ఏమార్చడం కోసం, ఓట్ల కోసం అధికార పార్టీ ఆడుతున్న రాజకీయ క్రీడలో బలహీన వర్గాల నేతలు కేవలం పావులు మాత్రమే. వారికి నిజమైన అధికారాలు లేవు. సొంతంగా నిర్ణయాలు చేయగల శక్తి లేదు. తాము ప్రాతినిధ్యం వహించే వర్గాలను సాధికారుల్ని చేయగలిగే అవకాశములేదు. ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీల ఉపాధి, విద్య తదితర కార్యక్రమాలెన్నో జరిగేవి. ఇప్పుడు దానిని 56 కార్పొరేషన్లుగా విడగొట్టి వాటికి చైర్మన్ల పదవులను ఏర్పాటు చేశారు గానీ.. వాటికి నిధులు కేటాయించకుండా కేవలం ఉత్సవ విగ్రహా లుగా మార్చేశారు. చంద్రబాబునాయుడు పాలనలో టిటిడిబీ ఏపిఐ ఐసీబీ ఆర్టీసీ వంటి రాష్ట్రస్థాయి సంస్థలకు చైర్మన్లుగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను నియమించిన చరిత్ర ఉండగా.. ఇపుడు వాటిని జగన్ తన సొంత కులస్థులతో నింపేశారు. వాస్తవాలు ఈవిధంగా ఉంటే.. ఇటీవల రాష్ట్రంలో పలు ప్రాంతాలలో సామాజిక సాధికార బస్సు యాత్రలంటూ అధికార పార్టీ చేసిన విన్యాసాలు అన్నిచోట్లా బెడిసికొట్టాయి. అధికార పార్టీ చెప్పే సామాజిక సాధికారత ముసుగు తొలిగిపోయింది. ప్రజలు వాస్తవాలను గ్రహించారు. కొసమెరుపు ఏమిటంటే.. రాబోయే ఎన్నికలలో గెలుపు అవకాశాలు లేవంటూ వైఎస్సార్సీపీ అధిష్టానం నిర్ధాక్షిణ్యంగా సీట్లు నిరాకరించిన వారిలో బలహీన వర్గాలవారే అత్యధికంగా ఉన్నారు. ఇదీ జగన్ మార్క్ సామాజిక సాధికారత. కాదని ఎవరైనా అనగలరా?

# పొత్తుల కోసం కమలనాధుల తహతహ

■ జనసేనతో పాటు తనకూ మెజార్టీ సీట్లంటూ టిడిపి ముందు డిమాండ్ ■ 2014 తరహాలో తమ భాగస్వామ్యంతో ప్రభుత్వం ఏర్పాటుకు వ్యూహం ■ తదనంతరం బలం పెంచుకునే లక్ష్యంగా పావులు కదుపుతున్న బీజేపీ ■ కాంగ్రెస్ రాష్ట్రాధినేత్రిగా వై.ఎస్.షర్మిళ ఎంట్రీ ఇవ్వడంతో ఆశలపై నీళ్లు ■ ప్రస్తుత స్థితిలో తెలుగుదేశం పార్టీతో జతకట్టడం తప్పా బీజేపీకి లేదు మరో మార్గం




సయ్యద్ నిసార్ అహ్మద్
780 101 9343

దేశ రాజకీయాలలో బీజేపీ వ్యూహాలు కాస్త భిన్నంగానే ఉంటాయి. ఆ పార్టీ ఏ వ్యూహమేసినా అధికారంలో భాగస్వామ్యం కోరుకే అవుతుంది. ఇదే తరహా రాజకీయ చాణిక్యాన్ని ఏపీలోనూ ప్రదర్శించాలని బీజేపీ అగ్రనాయకత్వం పావులు కదుపుతోంది. తొలి నుంచి ఏపీలో తానే ప్రత్యామ్నాయం కావాలని భావిస్తున్న బీజేపీ ప్రతి అవకాశాన్ని వినియోగించుకొనేందుకు పావులు కదుపుతోంది. గత కొన్నేళ్లుగా దక్షిణాది రాష్ట్రాలపై ప్రత్యేక నజర్ పెట్టిన కమలం నాయకత్వం ఒక్కో రాష్ట్రంలో ఒక్క వ్యూహం పదును పెడుతోంది. కర్ణాటక లో గతంలో సక్సెస్ అయిన బీజేపీ మిగితా దక్షిణాది రాష్ట్రాలలో వాటిని అమలు చేయాలని యోచిస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ బలహీనంగా ఉన్న సమయంలో అక్కడ బీఆర్ఎస్ కు తానే ప్రత్యామ్నాయం అన్నట్లుగా రాజకీయ వ్యూహాలను పదునుపెట్టింది. కానీ కర్ణాటక రాష్ట్రంలో విజయంతో అనూహ్యంగా తెలంగాణలో పుంజుకొన్న కాంగ్రెస్ ఏకంగా అధికారం చేపట్టింది. దీంతో తెలంగాణపై ఆశలు వదులుకొన్న బీజేపీ నాయకత్వం ఇపుడు ఏపీలో అధికారంలో పాగా కోసం వ్యూహాలను పదునుపెడుతోంది. వాస్తవానికి స్కిల్ డెవలప్ మెంట్ కుంభకోణం ఆరోపణలపై నాడు చంద్రబాబు అరెస్ట్ కావడంతో జనసేనతో కలసి వైసీపీకి తాను ప్రత్యామ్నాయంగా ఎదగాలని బీజేపీ పావులు కదిపింది. కానీ ఆ తరువాత కాలంలో చంద్రబాబు బెయిల్ పై విడుదల కావడం, కాంగ్రెస్ లోకి వై.ఎస్.షర్మిళ ఎంట్రీ ఇవ్వడం వంటి పరిణామాలతో బీజేపీ ఊహించని పరిణామాలను ఎదుర్కొంది. మరోవైపు వైసీపీలో అంతర్గత విభేదాలతో చాలా మంది నేతలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరుతున్నారు. ఈ చేరికల జోస్ తో ఉన్న టీడీపీ నాయకత్వం జనసేన పార్టీతో ఇప్పటికే అవగాహన చేసుకోగా తనకు దూరంగా ఉన్న బీజేపీని సైతం దగ్గరకు తీసుకోవాలని యోచిస్తోంది.

వాస్తవానికి ఏపీలో బీజేపీకి ఉన్న ఓటు శాతం నామ మాత్రం. ఆ పార్టీని చూసి టీడీపీకి ఓటేసేవారు తక్కువే. అంతేకాదు బీజేపీకి చేరువైతే ఓ వర్గం ప్రజలు తమకు దూరంగా ఉంటారు అన్నది మెజార్టీ టీడీపీ నేతల్లో ఉన్న భావన. వాస్తవ పరిస్థితి ఇలావుంటే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బీజేపీతో దోస్తీకి ఉత్సాహం చూపడానికి కారణం కేవలం కేంద్రం అండదండలు ఎన్నికల సమయంలో తమకు ఉంటుందన్న ఒకే ఒక కారణంగా తెలుస్తోంది. ఈ ఒక్క కారణంతోనే టీడీపీ నాయకత్వం బీజేపీతో దోస్తీకట్టేందుకు ఉత్సాహం చూపుతోంది. అయితే ఏపీలో టీడీపీని పక్కకు నెట్టి తానే ప్రత్యామ్నాయం కావాలని వ్యహాలు రచిస్తున్న బీజేపీకి కూడా తెలుగుదేశం పార్టీతో జతకట్టడం తప్పా ఆ పార్టీకి మరో మార్గంలేకపోలేదు. కానీ చంద్రబాబు వైపు నుంచి వస్తున్న అనుకూల సంకేతాలను తనకు అనుకూలంగా మల్చుకోవాలని బీజేపీ భావిస్తోంది. టీడీపీతో జతకట్టిన జనసేనతో బీజేపీ తొలి నుంచి మైత్రీ బంధం కొనసాగిస్తోంది. అదే సందర్భంలో జనసేన పార్టీ ఏపీ రాష్ట్ర రాజకీయాలలో వ్యవహరించాల్సిన పాత్రపై కూడా బీజేపీ అగ్రనేతలు దిశా నిర్దేశం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కారణం చేతనే జనసేనతోపాటు తనకు మొత్తంగా 75 అసెంబ్లీ స్థానాలు, 15 ఎంపీ స్థానాలను ఇవ్వాలని బీజేపీ డిమాండ్ చేస్తోందటా. బీజేపీ చేస్తున్న ఈ డిమాండ్ పై టీడీపీ నేతలు అంతర్గతంగా కొందరు ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారని తెలుస్తోంది. కానీ 175 అసెంబ్లీ స్థానాల్లో తనకు 25 అసెంబ్లీ, జనసేన పార్టీకి 50 అసెంబ్లీ స్థానాలను బీజేపీ డిమాండ్ చేయడం వెనక అసలైన మతలబుందని తెలుస్తోంది. 175 అసెంబ్లీ స్థానాలున్న ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్న 88 సీట్ల మ్యాజిక్ ఫిగర్ దాటాలి. బీజేపీ డిమాండ్ బట్టి చూస్తే 75 అసెంబ్లీ స్థానాలు వదిలేసి కేవలం వంద స్థానాల్లో పోటీ చేయాల్సి వస్తుంది. ఒకవేళ ఆ షరత్తులను అంగీకరించి జనసేన, బీజేపీకి 75 అసెంబ్లీ స్థానాలను వదిలేసి టీడీపీ కేవలం వంద స్థానాల్లో పోటీ చేస్తే వాటిలో యాభై నుంచి అరవై స్థానాలను ఆ పార్టీ గెలిచినా ప్రభుత్వ ఏర్పాటుకు ఇంకా సీట్ల అవసరముంటుంది. అదే సందర్భంలో 75 అసెంబ్లీ సీట్లలో పోటీచేసే జనసేన, బీజేపీ వాటిలో కనీసంగా 30 సీట్లు గెలుచుకొన్న వీరి సహాయంతోనే టీడీపీ సంకీర్ణ కూటమి సర్కార్ ఏర్పాటు చేయాల్సి వస్తుంది. అప్పుడు తమ నాయకత్వంలో ఏర్పడే టీడీపీ సకీర్ణ ప్రభుత్వంలో తాము చక్రం తిప్పొచ్చన్నది బీజేపీ లెక్క. పొత్తులో భాగంగా టీడీపీ ప్రభుత్వానికి మిత్రపక్షంగా ఉండేకంటే సంకీర్ణ ప్రభుత్వంలో తాను చక్రం తిప్పి ఏపీలో బలపడేందుకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నది బీజేపీ లెక్క. ఈ కారణంతోనే బీజేపీ తనకు తన మిత్రుడు జనసేన పార్టీకి 75 అసెంబ్లీ, 15 ఎంపీ స్థానాలను ఇవ్వాలని టీడీపీ ముందు బీజేపీ డిమాండ్ పెట్టినట్టు తెలుస్తోంది.

# ఎర్రకోటపై ఎవరి జెండా ఎగురుతుందో ?

■ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మాత్రం కాంగ్రెస్ కు శరాఘాతం ■ పొత్తు కుదిరితే తప్ప ఇండియా కూటమి బతికి బట్ట కట్టే పరిస్థితి లేదు ■ కానీ కూటమిలోని కొన్ని పార్టీలు కాంగ్రెస్ ను బాహాటంగా విమర్శించడం శోచనీయం ■ కొన్ని పార్టీలు కూటమికి అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తుండటం గమనార్హం ■ మరికొన్ని పార్టీలు ఇప్పటికే వేరే దారి వెతుక్కున్నయన్నది అక్షర సత్యం




భాస్కర్ యలకంటి
:8919464488

ఏకపార్టీ పాలన నుండి సంకీర్ణ శకం ఆరంభం అయ్యాక ఏర్పడ్డ ప్రభుత్వాలు కుప్పకూలుతుండడంతో దాని నివారణ కొరకు ఎన్నికలకు ముందే భారత ఎన్నికల యవనిక మీద కూటములు కట్టే సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టబడింది. అందులో భాగంగానే ఇప్పటికీ సరికొత్త రాజకీయ కూటములు ఏర్పడుతూనే ఉన్నాయి. భావసారూప్యత గల పార్టీల రాజకీయ పునరేకీకరణలో భాగంగా ఆర్నెల్ల కిందట ఆర్భాటంగా ఆవిర్భవించిన ఇండియా కూటమి ఇప్పుడు మెల్లగా బీటలు వారుతున్నది. ఇరవై ఆరు ప్రతిపక్ష పార్టీలతో గత జూలై నెలలో పాత యూపీఏ తన పేరు మార్చుకొని ఇండియా కూటమిగా పురుడుపోసుకుంది. ప్రారంభంలో ఈ కూటమి బాగా విస్తరించి ఎన్డీయేను ఎదుర్కొనే ధీటైన శక్తిగా జాతీయ మీడియా దృష్టిని సైతం ఆకర్షించింది. 2019

ఇదిలా వుండగా ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మాత్రం కాంగ్రెస్ కు శరాఘాతంగా మారాయని చెప్పవచ్చు. కనీసం మూడు రాష్ట్రాలలో సత్తా చాటాలని ఆశపడ్డ కాంగ్రెస్ కు నిరాశే మిగిలింది. కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అధికారంలోకి రాగలిగింది. దీంతో ఇండియా కూటమిలో లుకలుకలు మొదలయ్యాయి. కూటమిలోని కొన్ని పార్టీలు కాంగ్రెస్ ను బాహాటంగా విమర్శించడమే కాకుండా ఖాతరు కూడా చేయడం లేదు. కూటమిలో విభేదాలు తారాస్థాయికి చేరడంతో కొన్ని పార్టీలు కూటమికి అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తుండగా మరికొన్ని పార్టీలు వేరే దారి వెతుక్కుంటున్నాయి. అందుకు విరుద్ధంగా ఎన్డీయే కూటమి మాత్రం తాను బలంగా లేని రాష్ట్రాలలో కొత్త పొత్తులకు తెర లేపుతున్నది. ప్రత్యర్థులకు సైతం అర్థం కాని కొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. ఇండియా కూటమిలోని పార్టీలను సైతం తనవైపు తిప్పుకోవడానికి ప్రయత్నం చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీతో, ఉత్తరప్రదేశ్ లో ఆరెల్డీతో కొత్త పొత్తుల దిశగా సంకేతాలు వెలువడుతుండడం చూస్తుంటే రోజురోజుకు ఎన్డీయే మరింత లో కొత్త ఆశలు రేకెత్తుస్తున్నాయి. దక్షిణాదిన బలహీనంగా ఉన్న పార్టీకి ఇది కొంత ఊపిరిపోసినట్టు అయింది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో గతంతో పోలిస్తే ఈసారి ఎక్కువ సంఖ్యలో సీట్లు,ఓట్లు పొందడంతో కనీసం పది లోక్ సభ సీట్లపై కన్నేసింది. ఉత్తరప్రదేశ్ లో ప్రతిపక్ష పార్టీలతో పొత్తు కుదిరితే తప్ప ఇండియా కూటమి బతికి బట్ట కట్టే పరిస్థితి లేదని విశ్లేషకులు అంటున్నారు. ఉత్తరప్రదేశ్ విషయానికొస్తే లా అండ్ ఆర్డర్ నియంత్రణతో పాటు అభివృద్ధి మంత్రం జపిస్తుండడంతో యోగి ఆదిత్యనాథ్ తిరుగులేని నాయకుడిగా విజయపరంపర కొనసాగిస్తున్నాడు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో రామ మందిర నిర్మాణంతో ఉత్తరప్రదేశ్ కేంద్ర బిందువు మారింది. అత్యధిక స్థానాలను తిరిగి కైవసం చేసుకోవడం ద్వారా ఢిల్లీ పీఠంపై ముచ్చటగా మూడోసారి పాగా వేయాలని బీజేపీ సన్నాహాలు చేస్తుండగా కాంగ్రెస్,సమాజ్ వాది పార్టీలు దాన్ని నియంత్రించేందుకు తెర వెనుక మంత్రాంగం జరుపుతూనే ఉన్నాయి. దేశంలోని అన్ని శక్తులు ఏకమై మోదీని గద్దె దించాలని గర్జించే మమతా బెనర్జీ మాత్రం బెంగాల్ లో ఎవ్వరితో కలవనంటోంది. మోదీని ఎదుర్కోవడంతో పాటు కమ్యూనిస్టులతో అంటకాగుతున్న కాంగ్రెస్ ను సైతం ఖతం పట్టిస్తానని బెంగాల్ దీదీ శపథం చేస్తున్నది. ఒడిశా విషయానికి వస్తే ప్రతిపక్షం ఎవరనేది నిర్ణయించుకోవాల్సిన పరిస్థితి ఉంది. చాలా ఏళ్లుగా అధికారం కోసం ఎదురుచూస్తున్న బీజేపీకి ఇప్పటికీ నిరాశే మిగిలింది. నవీన్ పట్నాయక్ రూపంలో బలమైన ప్రజల మద్దతు గల నాయకుడు ఉన్నంతవరకు ఇతర పార్టీలకు అధికారం కాస్త కష్టమేనని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

ఇక బీహార్ లో కాంగ్రెస్, ఆర్జేడి,సిపిఐ కూటమిని దెబ్బతీసి నితీష్ కుమార్ బీజేపీతో చేతులు కలిపాడు. నితీష్ ఆఫర్ ను బీజేపీ స్వాగతించడం వెనుక భవిష్యత్తు రాజకీయ కోణం దాగి ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీహార్ లో ఏ ఒక్క పార్టీ ఒంటరిగా అధికారాన్ని చేపట్టే స్థాయిలో లేదన్నది నగ్న సత్యం. ఓట్ల బదిలీ కాకుండా అధికారం రాదని,పొత్తుల ద్వారా మాత్రమే అధికారాన్ని కైవసం చేసుకోవచ్చని గ్రహించిన బీజేపీ నితీష్ తో దోస్తీకి సిద్ధపడింది. లోక్ సభ ఎన్నికలలో కీలకమైన స్థానాలను జెడియు మైత్రితో కైవసం చేసుకోవడంతో పాటు ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్న ఆర్జెడి నాయకుడు తేజస్వి యాదవ్ దూకుడుకు కళ్లెం వేయడం అనివార్యమని బీజేపీ గ్రహించింది. బీహార్ లో కాంగ్రెస్ పార్టీ ప్రభావం కొంతే అయినప్పటికీ ఓట్ల బదిలీ మాత్రం కీలకం కావడంతో అది ఎవరి కొంప ముంచుతుందోనని అన్ని పార్టీలు లోలోపలే బెంబేలెత్తుతున్నాయని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమి ఇటీవల ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ లో ఎలాంటి ప్రత్యేక ప్రజాకర్షక పథకాలు ప్రకటించలేదు. ఎన్నికవేళ అయినప్పటికీ ప్రజాకర్షణకు ప్రాధాన్యత నివ్వకపోవడం సాహసోపేత నిర్ణయమని, అది రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తామనే అధికార పార్టీ ధీమాని,ధృఢ సంకల్పాన్ని,ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని విమర్శకులు సైతం అంటున్నారు.



# దూకుడు పెంచిన ముఖ్యమంత్రి

● పాలనపై ప్రత్యేక ముద్ర ● చక చకా నియామకాలు
● తెలంగాణ కాంగ్రెస్ మాజీ ఎంపీకి కీలక పదవి
● తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా సిరిసిల్ల రాజయ్య

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి సారథ్యాన్ని వహిస్తోన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై తనదైన ముద్ర వేస్తున్నారు. లోక్సభ ఎన్నికలు సమీపిస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో తనకంటూ ఓ ప్రత్యేక టీమ్ను ఏర్పాటు చేసుకుంటున్నారు. అన్ని లోక్సభ స్థానాలను గెలుచుకునే దిశగా పావులు కదువుతున్నారు. శాంతి భద్రతలు, ప్రజా సమస్యల పరిష్కారం, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల కల్పన, ఎన్నికల ప్రచార సమయంలో ప్రకటించిన ఆరు ఉచిత గ్యారంటీల అమలు.. వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడానికి ప్రాధాన్యత ఇస్తోన్నారు రేవంత్ రెడ్డి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో చోటు చేసుకున్నట్లుగా భావిస్తోన్న తప్పులను సరిదిద్దుతున్నారు. ఈ క్రమంలో మరో కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, లోక్సభ మాజీ సభ్యుడు సిరిసిల్ల రాజయ్యకు కీలక పదవిని అప్పగించారు. ఆయనను తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్గా నియమించారు. మరో ముగ్గురిని ఈ కమిషన్ సభ్యులుగా అపాయింట్ చేశారు. ఎం రమేష్, సంకేపల్లి సుధీర్ రెడ్డి, నెహ్రూ నాయక్ మాలోత్.. తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా నియమితులు అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ వస్తోన్నారు సిరిసిల్ల రాజయ్య. 2009 నాటి ఎన్నికల్లో వరంగల్ నియోజకవర్గం నుంచి లోక్సభకు ఎన్నికయ్యారు. తన సమీప ప్రత్యర్థి, భారత్ రాష్ట్ర సమితికి చెందిన రామగళ్ల పరమేశ్వర్పై లక్షా 24 వేలకు పైగా ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. 2014లో కూడా వరంగల్ లోక్సభ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు గానీ ఓటమి పాలయ్యారు.



# రైతులకు మేలు చేసే పథకాలు మావి

● అన్నదాతలకు బ్యాంకులు రుణాలపై మాది గ్యారెంటీ ● ఆర్టికల్ 370 రద్దుకు దశాబ్దాల పాటు కాంగ్రెస్ అడ్డంకులు ● గత 10 ఏళ్లలో ఎన్నో నూతన శిఖరాలను అధిరోహించిన భారత్
● దేశాన్ని మూడో ఆర్థిక శక్తిగా అభివృద్ధి చేసేందుకు మీ ఆశీస్సులు ఇవ్వండి
● హరియాణా పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ

హర్యానా.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం హరియాణా లో పర్యటించారు. రేవాడీలోని ఎయిమ్స్కు శంకుస్థాపన చేసిన ప్రధాని.. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. రైతులకు మేలు చేసే పథకాలపై మా ప్రభుత్వం పని చేస్తోంది. గతంలో అన్నదాతలకు బ్యాంకులు రుణాలు ఇచ్చేవి కాదు. కానీ దానిపై మేం వారికి గ్యారంటీ ఇచ్చాం అని మోదీ తెలిపారు. రైతుల ఆందోళన కొనసాగుతున్న వేళ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

వాళ్లే ఇప్పుడు జై సీతారామ్ అంటున్నారు: రేవాడీ సభలో ప్రధాని కాంగ్రెస్పై మరోసారి విరుచుకుపడ్డారు. శ్రీరాముడంటే ఊహ, అయోధ్యలో ఆలయనిర్మాణం వద్దన్న వాళ్లే ఇప్పుడు జై సీతారామ్ అని నినదిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆర్టికల్ 370 రద్దుకు దశాబ్దాల పాటు కాంగ్రెస్ అడ్డంకులు సృష్టించిందని, కానీ తమ ప్రభుత్వం దానిపై గ్యారెంటీ ఇచ్చి నెరవేర్చిందని గుర్తుచేశారు. గత 10 ఏళ్లలో భారత్ ఎన్నో నూతన శిఖరాలను అధిరోహించింది. ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మన దేశాన్ని అమితంగా గౌరవిస్తున్నారు. 11వ స్థానంలో ఉన్న మనం.. ఐదో ఆర్థిక శక్తిగా ఎదిగాం. ఇదంతా మీ ఆశీర్వాదం వల్లే సాధ్యమైంది. మూడోసారి పాలనలో దేశాన్ని మూడో ఆర్థిక శక్తిగా అభివృద్ధి చేసేందుకు మీ ఆశీస్సులు కావాలి అని మోదీ ప్రజలను కోరారు. వచ్చే ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే 400కు పైగా స్థానాలను గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. అలాగే . 17 వేల కోట్ల పనులను రాజస్థాన్ కు కానుక ఇచ్చిన సందర్భంగా అభివృద్ధి చెందిన భారత్, అభివృద్ధి చెందిన రాజస్థాన్ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మోదీ ప్రసంగించారు. పీఎంఓ నుండి అందిన సమాచారం ప్రకారం, మోదీ ప్రారంభించిన, శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులు రోడ్లు, రైల్వేలు, సౌరశక్తి, విద్యుత్ ప్రసారం, తాగునీరు, పెట్రోలియం, సహజ వాయువుతో సహా అనేక ముఖ్యమైన రంగాలకు సంబంధించినవి. 5,000 కోట్లకు పైగా విలువైన వివిధ జాతీయ రహదారుల ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. కాగా పంటలకు కనీస మద్దతు ధరపై చట్టం చేయాలని కోరుతూ అన్నదాతలు చేపట్టిన ఆందోళన మూడోరోజూ కొనసాగుతోంది. దీనిపై రైతు సంఘాలతో కేంద్రమంత్రులు గురువారం జరిపిన చర్చలు ఫలించలేదు. తమ ఆందోళనను ఉద్ధృతం చేస్తామని, తప్పకుండా దిల్లీ చేరుతామని రైతన్నలు చెబుతున్నారు. ప్రస్తుతం వీరంతా పంజాబ్, హరియాణా సరిహద్దుల్లోనే ఉన్నారు. అటు, దేశ రాజధాని సరిహద్దుల్లోనూ భారీగా బలగాలు మోహరించాయి.

# కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్

## ఎన్నికల ముందు స్తంభింపచేసిన ఐటీ శాఖ

● పార్టీ అప్పీల్‌కు వెళ్లడంతో ఖాతాల పునరుద్ధరణ ● పజాస్వామ్య ప్రక్రియకు విఘాతం అంటూ మాకెన్ తీవ్ర ఆరోపణలు ● ఈ నిర్ణయం రాజకీయ ప్రేరేపితమైనదని మండిపాటు



దిల్లీ: దేశంలో సార్వత్రిక ఎన్నికల హడావుడి నడుస్తోన్న తరుణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు బ్యాంకు ఖాతాలను ఆదాయపన్ను విభాగం ఫ్రీజ్ చేసినట్లు ఆ పార్టీ నేతలు వెల్లడించారు. వాటిలో యూత్ కాంగ్రెస్ ఖాతా కూడా ఉందని తెలిపింది. ఈ ప్రకటన చేసిన గంట తర్వాత.. ఆ ఖాతాలను పునరుద్ధరించారు. దీనిపై పార్టీ దిల్లీలోని ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్లో పార్టీ అప్పీల్ చేయడంతో ఉపశమనం లభించింది. ఇది ప్రజాస్వామ్య ప్రక్రియకు విఘాతం కలిగించే దెబ్బ అని ఆ పార్టీ ప్రతినిధి అజయ్ మాకెన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ బిల్లులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి ప్రస్తుతం మా చేతిలో ఒక్క రూపాయి కూడా లేదు. న్యాయ యాత్రతో పాటు పార్టీకి చెందిన రాజకీయ కార్యకలాపాలపై ఈ నిర్ణయం ప్రభావం చూపనుంది. మేం జారీ చేసిన చెక్కులను బ్యాంకులు అంగీకరించడం లేదని మాకు సమాచారం అందింది. కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ అయ్యాయి. క్రౌడ్ ఫండింగ్ ద్వారా వచ్చిన డబ్బు నిలిచిపోయింది అని ఆయన తెలిపారు.

ఈ నిర్ణయం రాజకీయ ప్రేరేపితమైనదని, తమ ఎన్నికల సంసిద్ధతను దెబ్బతీసేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రూ. 210 కోట్ల పన్ను రికవరీ నిమిత్తం ఆదాయపన్ను శాఖ వీటిని ఫ్రీజ్ చేసినట్లు తెలుస్తోంది. ఇది ప్రజాస్వామ్యంపై దాడి అంటూ కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తంచేశారు. భాజపా సేకరించిన సొమ్మును ఎన్నికల్లో వినియోగిస్తారు. కానీ మేం క్రౌడ్ ఫండింగ్ ద్వారా సమీకరించుకున్న నిధుల్ని అడ్డుకుంటారు. అందుకే.. భవిష్యత్తులో ఎన్నికలు ఉండవని నేను చెప్పాను.

దేశంలో బహుళ పార్టీ వ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని న్యాయవ్యవస్థను అభ్యర్థిస్తున్నాను అని ఖర్గే వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీలకు విరాళాలు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సంచలన తీర్పు వెలువరించింది. ఆ మరుసటి రోజే ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం.



# రష్యా ఉపగ్రహ విధ్వంసక ఆయుధాన్ని తయారు చేస్తోంది

● తమకి స్పష్టమైన సమాచారం ఉందన్న అమెరికా ● దిగువ కక్ష్యలో ఉండే వ్యోమగాములకు సైతం ప్రమాదకరమని ఆందోళన ● రోదసిలో పూర్తి గందరగోళ పరిస్థితులు నెలకొంటాయని వెల్లడి

వాషింగ్టన్: ఉపగ్రహ విధ్వంసక ఆయుధాన్ని రష్యా అభివృద్ధి చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందని అమెరికా గురువారం ప్రకటించింది. దీన్ని తీవ్ర ఆందోళన కలిగించే అంశంగా పేర్కొంది. ఆ ఆయుధాన్ని ఇంకా ప్రయోగించలేదని తెలిపింది. ప్రస్తుతానికైతే ఎలాంటి ముప్పులేదని శ్వేతసౌధం ప్రతినిధి జాన్ కిర్బీ స్పష్టం చేశారు. రష్యా రహస్యంగా ఓ కీలక ఆయుధాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు సమాచారం అమెరికన్ ఇంటెలిజెన్స్ వద్ద ఉందని ఇటీవల వార్తలు వచ్చాయి. దీనిపై నిజాలను బయటపెట్టాలని అధ్యక్షుడు బైడెన్ యంత్రాంగాన్ని ప్రతినిధుల సభ ఇంటెలిజెన్స్ కమిటీ ఛైర్మన్ మైక్ టర్నర్ బుధవారం డిమాండ్ చేశారు. దాని పర్యవసానాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. ఈ నేపథ్యంలో ఆ వార్తల్ని శ్వేతసౌధం గురువారం ధ్రువీకరించింది. అయితే, ప్రస్తుతానికి ఇంతకు మించి సమాచారాన్ని వెల్లడించలేమని తెలిపింది.

రష్యా తయారు చేస్తున్న ఉపగ్రహ విధ్వంసక ఆయుధానికి అణ్వస్త్ర సామర్థ్యం ఉందంటూ వచ్చిన వార్తలపై మాత్రం కిర్బీ స్పష్టతనివ్వలేదు. తక్షణమే దీనివల్ల ఎలాంటి ప్రమాదం లేకపోయినప్పటికీ.. భూ కక్ష్యలోని ఉపగ్రహాలకు ముప్పు పొంచి ఉంటుందని తెలిపారు. దిగువ కక్ష్యలో ఉండే వ్యోమగాములకు సైతం ఇది ప్రమాదకరమన్నారు. అంతరిక్షం నుంచి భూమిపై దాడి చేసే సామర్థ్యం ఆ ఆయుధానికి ఉందని మాత్రం చెప్పట్లేదని కిర్బీ అన్నారు. అలాగే దీని తయారీని కొన్ని నెలల క్రితమే ప్రారంభించారన్నారు. ఏళ్లుగా దీనిపై పని జరుగుతోందంటూ వస్తున్న వార్తల్ని ఆయన కొట్టిపారేశారు. రష్యా తయారు చేస్తున్న ఆయుధానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని బైడెన్కు తెలియజేశామని చెప్పారు.

ఈ సమాచారాన్ని భాగస్వామ్య దేశాలతో పంచుకోవాలని ఆయన ఆదేశించినట్లు వెల్లడించారు. ఒకవేళ మాస్కో అణ్వస్త్ర సామర్థ్యం ఉన్న ఆయుధాన్ని అంతరిక్షంలోకి పంపితే అది చాలా ప్రమాదకరమని అమెరికన్ ఎంటర్ప్రైజ్ ఇన్స్టిట్యూట్ స్పేస్ అండ్ డిఫెన్స్ బడ్జెట్ నిపుణుడు టాడ్ హారిసన్ తెలిపారు. భూదిగువ కక్ష్యలో అణ్వస్త్ర ప్రయోగం వల్ల ఉపగ్రహాలన్నీ దెబ్బతింటాయని చెప్పారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం సైతం ప్రభావితమవుతుందన్నారు. దానిలోని వ్యోమగాములకూ ముప్పు తప్పదని వివరించారు. రోదసిలో పూర్తి గందరగోళ పరిస్థితులు నెలకొంటాయని తెలిపారు.

# ప్రపంచ డిమాండ్‌ను తీర్చేలా భారత శ్రామిక శక్తి

● సరికొత్త బెంచ్ మార్క్‌ని సృష్టించడం ఖాయం ● ప్రపంచానికి సరికొత్త నైపుణ్యాలు అందించడం అనే మంత్రాన్ని ఫలించింది ● కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్



న్యూఢిల్లీ, : స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికాస్ భారత్ పిలుపుతో 2047 నాటికి మన దేశాన్ని స్కిల్ డెవలప్ మెంట్ లో మరింత వృద్ధి సాధించే దిశగా దూసుకెళ్తున్నాయి. అందులో భాగంగా.. 15 ప్రసిద్ధ సంస్థలు, పరిశ్రమ దిగ్గజాలు మరియు ప్రముఖ విద్యాసంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి దీనిద్వారా రాబోయే రోజుల్లో స్కిల్ డెవలప్ మెంట్ కోసం అమృత్ పీఠిని ఏర్పాటు చేస్తాయి. ఇందులో భాగంగా ఫ్లిప్ కార్ట్, టీమ్ లీజ్, ఇన్ఫోసిస్, ఐఐటీ గౌహతి అండ్ లాజిక్ నాట్స్, టైమ్స్ ప్రో, బీసీజీ, గూగుల్, అప్ గ్రాడ్, అన్ స్టాప్, మైక్రోసాఫ్ట్, ఎం 3 ఎం ఫౌండేషన్, రిలయన్స్ ఫౌండేషన్, యస్ ఫౌండేషన్ యుపిఎస్ మరియు టైమ్ లీజ్ ఎడ్ టెక్ లాంటి దిగ్గజాలతో భాగస్వామ్యాలు ప్రకటించబడ్డాయి. కేంద్ర విద్య మరియు నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారు మాట్లాడుతూ డారు. ఆయన మాట్లాడుతూ... భారతదేశ యువశక్తికి నైపుణ్యం మరియు సాధికారత కోసం అనేక కార్యక్రమాలు మరియు పరిశ్రమ భాగస్వామ్యాలను ప్రారంభించడం మాకు సంతోషంగా ఉంది. గూగుల్, మైక్రోసాఫ్ట్, ఫ్లిప్కార్ట్, టీమ్లీజ్, అప్గ్రాడ్, రిలయన్స్ ఫౌండేషన్ వంటి మరిన్ని సంస్థలతో ఇవాళ ఏర్పడిన ఈ భాగస్వామ్యాలు స్కిల్ ఇండియా మిషన్ను మరింత ముందుకు నడిపిస్తాయి. అంతేకాకుండా ప్రపంచ అవకాశాలను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్న సమర్థవంతమైన, ఉత్పాదక మరియు సమర్థవంతమైన వర్క్ఫోర్స్ ను నిర్మిస్తాయి. నైపుణ్యం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం మరియు అప్ స్కిల్లింగ్ మంత్రాన్ని స్వీకరించడం ద్వారా భారతదేశం రాబోయే రోజుల్లో తిరుగులేని శక్తిగా మారుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. నైపుణ్య పర్యావరణ వ్యవస్థలో మేము వివిధ డిజిటల్ కార్యక్రమాలను ప్రారంభించాము. వీటి ద్వారా ఎక్కడైనా, ఎప్పుడైనా మరియు అందరూ నైపుణ్యాలను నేర్చుకోవచ్చు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతున్నప్పుడు, సాంకేతికత, స్కిల్ మరియు సుస్థిరతను ఉపయోగించుకోవడం ద్వారా, భారతీయ శ్రామికశక్తి దేశీయ డిమాండ్ను మాత్రమే కాకుండా ప్రపంచ డిమాండ్ను కూడా తీర్చగలదు. ఇది సరికొత్త బెంచ్ మార్క్ లను సృష్టిస్తుంది అని అన్నారు ఆయన. కేంద్ర విద్య మరియు అతుల్ కుమార్ తివారీ, కార్యదర్శి, ఎంఎస్డి డా. నిర్మల్జీత్ సింగ్ కల్సి, చైర్పర్సన్, , శ్రీమతి త్రిషల్జిత్ సేథి, డైరెక్టర్ జనరల్ (శిక్షణ), ఇంటర్నేషనల్ ఎండి వేద్ మణి తివారీ ప్రసంగించారు.

# కాంగ్రెస్‌లో చేరికలు

## టిఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ నేత కాంగ్రెస్‌లో చేరిక



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పలువురు బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారుల ఇన్ చార్జీ దీప దాస్ మున్షి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఆర్ చలపతిరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దీపా దాస్ మున్షి చలపతిరావు మెడలో కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కోసం ఎంతో కష్టపడి పని చేశామని టిఆర్ఎస్ లో ఉద్యమకారులకు గుర్తింపు లేదని తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు జరిగినా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే విజయమని అన్నారు.

# ప్రభుత్వ తీరును స్వాగతిస్తున్నాం

● బీసీలకు అన్ని రంగాలలో రిజర్వేషన్లు పెంచాలి ● అసెంబ్లీలో కులగణన తీర్మానం హర్షణీయం ● 14 బి.సి సంఘాల సమావేశంలో ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో సమగ్ర కుల గణన చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం 14 బీసీ సంఘాల సమావేశం జరిగింది. సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. ఇది కులగణన లెక్కలు రాగానే బి.సి.ల పంచాయితీ రాజ్ రిజర్వేషన్లను 22 శాతం నుంచి 42 శాతంకు పెంచాలి. జనగణనలో కుల గణన చేయడానికి కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి అన్ని రాజకీయ ప్రతిపక్ష పార్టీలు వచ్చే పార్లమెంటు సమావేశంలో ఐకమత్యంతో ఒక్కటే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి. అలాగే ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ రైల్వే, ఎల్.ఐ.సి, బి.హెచ్.ఈ.ఎల్, బి.డి.ఎల్, బ్యాంకింగ్, రక్షణ సంస్థలు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదని అన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు పార్లమెంటులో ఏకమై కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచాలని కోరారు. పై రెండు ప్రధాన డిమాండ్ల సాధనకై పార్లమెంటులో ఉన్న 34 రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి జులై నెలలో జరిగే పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలని, ప్రభుత్వం దిగిరాకపోతే పార్లమెంటు సమావేశాలు బహిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కుల గణన అవసరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం కల్పించిన సదుపాయాల కోసం అవసరం.

కుల గణనతో ఒక్కొక్క కులం జనాభాతో పాటు సాంఘీక, ఆర్థిక, రాజకీయ వివరాలు సేకరించి వారి కులాలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు లబిస్తాయి. జనాభా ప్రకారం కులాల కార్పొరేషన్లకు, పెడరేషన్లకు బడ్జెట్ కేటాయించి వారి ఆర్థికాభివృద్ధి కి చర్యలు తీసుకొనే అవకాశం ఉంటుంది, బి.సి కులాల మధ్య ఉన్న వ్యత్యాసాలను తొలగించడానికి గ్రూపులుగా వర్గీకరించడానికి కులాల వారి జనాభా లెక్కలు ఉపయోజపడుతుంది. కేంద్ర ప్రభుత్వం జన గణనలో కులగణన చేపట్టడానికి అంగీకరించకుండా బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుంది. బిజెపి పార్టీలో ఉన్న బీసీ నాయకులంధరూ కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలని కోరారు. ఈ సమావేశానికి నీల వెంకటేష్, నందా గోపాల్, జి. భరత్, రాజేందర్, అనంతయ్య, పి. సుధాకర్, జి. అంజి, రామకృష్ణ, కోట్ల శ్రీనివాస్, జోషి రాఘవ, జి. కృష్ణ యాదవ్, నరసింహ గౌడ్, ఉదయ్ నేత, పి. సతీశ్, రాజ్ కుమార్, సిరిశాల మంగతయారు, గిద్ద శ్రీనివాస్ నాయడు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# వేలాది కోట్ల నిధుల దుర్వినియోగం

● కాగ్ రిపోర్టు ఆధారంగా విచారణ జరుపుతాం ● గొర్రెల పంపిణీ, ఇసుక తవ్వకాలు, నిధులు దుర్వినియోగం, బిల్లుల చెల్లింపుల్లో అక్రమాలు అన్నింటిపై విచారణ జరిపిస్తాం ● తప్పు చేసిన ఏ ఒక్కరిని కూడా వదలబోం ● కాగ్ నివేదికపై మంత్రి జూపల్లి కృష్ణారావు కామెంట్స్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలు, నిధుల దుర్వినియోగంపై కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలు వాస్తవమని తేలాయని, ఇందుకే రాజ్యాంగబద్ధమైన సంస్థ కాగ్ ఇచ్చిన నివేదిక నిదర్శమని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో జరిగిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో అవకతవకలను కాగ్ ఎత్తిచూపిందని తెలిపారు. ప్రాజెక్టు లక్ష్యాన్ని చేరుకోకపోగా.. ఖజానాపై పెనుభారం మోపిందని కాగ్ ఆక్షేపించిన విషయాన్ని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో ప్రయోజనాలు ఎక్కువ చేసి చూపి, ఖర్చులేమో తక్కువ చూపారని, కానీ వాస్తవంగా రూపాయి వ్యయంపై వచ్చే ఆదాయం 52 పైసలే మాత్రమేనని కాగ్ స్పష్టం చేసిందన్నారు. సమగ్ర ప్రాజెక్టు నివేదికలో ధరల పెరుగుదల వర్తింపు సహ పలు అంశాలను చూపకుండా ఆ తర్వాత పెంచారని కాగ్ ఎత్త చూపిన విషయాన్ని ప్రస్తావించారు. అంతేకాకుండా గుత్తేదారులకు ప్రయోజనం చేకూరేలా వ్యవహరించారని అన్నారు. గొర్రెల పంపిణీ పథకంలో గోల్ మాల్, ఇసుక తవ్వకాల్లో అక్రమాలు, ఆసరా పింఛన్ల పంపిణీలో అవకతవకలు, దుబారా ఖర్చులు.. స్థానిక సంస్థలు, రెవెన్యూ ఆదాయం వంటి అంశాలపై వేల కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు కాగ్ నివేదిక బహిర్గతం చేసిందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గొర్రెల పంపిణీ పథకంలో ఇప్పటికే ఏసీబీ విచారణ కొనసాగుతుందని, ఈ పథకంలో వందల కోట్ల రూపాయాల అక్రమాలు జరిగినట్లు కాగ్ నివేదిక బహిర్గతం చేసిందన్నారు. గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అక్రమాలు చూస్తే విస్తుపోయేలా ఉన్నాయన్నారు. బైక్లు, కార్లు, అంబులెన్స్లు, ఆటోల్లో గొర్రెలను తరలించినట్లు కాగ్ నివేదిక పేర్కొందని, ఒకే ట్రిప్లో 126 గొర్రెలను బైక్ పై తరలించినట్లు, ఒకే ట్రిప్పులో 84 గొర్రెల రవాణాకు అంబులెన్స్ను వినియోగించినట్లు, 126 గొర్రెలను రవాణా చేయడానికి ఆటోను ఉపయోగించినట్లు ఇలా ఎన్నో విషయాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ గుర్తించారని వెల్లడించారు.

సీయం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే.. కేసీఆర్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై ఏసీబీ, విజిలెన్స్ విచారణకు ఆదేశించిందని, విచారణ కొనసాగుతోందని,.. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో జరిగిన వేల కోట్ల రూపాయాల కుంభకోణంపై జ్యుడీషియల్ విచారణ జరువుతామని సీయం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయంలో జరిగిన అవినీతిని కాగ్ ఎత్తిచూపిందని, ఆ రిపోర్టును మీరు చదివారా, దాని గురించి ఏం సమాధానం చెప్పుతారని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. కాగ్ రిపోర్టు ఆధారంగా బీఆర్ఎస్ హయంలో జరిగిన వేలాది కోట్ల అవినీతి, అక్రమాలపై విచారణ జరువుతామని, తప్పు చేసిన ఏ ఒక్కరినీ కూడా వదలబోమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ వాస్తవాలు మాట్లాడుతుందని ప్రజలు విశస్వసించారని, దీంతో కాంగ్రెస్ పార్టీపై విశ్వసనీయత పెరిగిందని తెలిపారు. కానీ ఇంకా బీఆర్ఎస్ నేతలు అదే అహంకారం, దౌర్జన్యం, దబాయింపు రాజకీయాలు అదే వైఖరిని కొనసాగిస్తున్నారని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని, చేసిన తప్పులను ఒప్పుకుని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరని, రాజకీయల్లో కొనసాగే నైతిక అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదన్నారు, కాదు కూడదంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్పుతారని, ఒక్క ఎంపీ సీటు కూడా బీఆర్ఎస్ గెలుచుకునే పరిస్థితి లేదన్నారు.

# దేశానికి మూడోసారి మోడీ ప్రధాని


● ఈటల రాజేందర్ ● బిజెపిలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతదేశానికి మూడోసారి మోడీ ప్రధాని కావడం ఖాయమని బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం టిఆర్ఎస్ కు చెందిన పలువురు భారతీయ జనతా పార్టీలో చేరారు. నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ ఇటీవల కమలదళంలో చేరిన వడ్డేపల్లికి చెందిన కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ కు అండగా ఉండేందుకు సొంత వడ్డేపల్లి వాసులు నేడు హుజురాబాద్ మాజీ శాసన సభ్యులు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికిన ఈటల రాజేందర్. ఓరుగల్లు గడ్డపై బిజెపి బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి మత్స్య సంఘం అధ్యక్షులు నర్సింగం, ఉపాధ్యక్షులు కోటి, ప్రధాన కార్యదర్శి శంకర్ మరియు డివిజన్ భారాస ప్రధాన కార్యదర్శి కటకం యాదగిరి, మాజీ డివిజన్ అధ్యక్షుడు అశోక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రోకుల సతీష్, సాగర్ గౌడ్, ఎథిరాజుల ఎల్లేశ్వర్, నరేష్ మరియు 50 మంది ముఖ్య నాయకులకు అభినవ్ భాస్కర్ నేతృత్వంలో ఈటల రాజేందర్ కండువా కప్పారు. అనంతరం ఈటల రాజేందర్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ... ఇటీవల నరేంద్ర మోడీ నాయకత్వానికి ఆకర్షితుడై ఢిల్లీలో బిజెపిలో చేరిన యువ నాయకుడు అభినవ్ భాస్కర్ కు మీరంతా అనాడు మహనీయులు స్వర్గీయ ప్రణయ్ భాస్కర్ కు ఎలా అయితే అండగా ఉన్నారో అలాగే ఉండి నగరంలో బీజేపిని అధికారం వైపు నడిపించే విధంగా కృషి చేయాలని కోరుతున్నాను. దేశంలో మూడోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం కొలువుదీరనుందని కాబట్టి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పార్టీకి ఓటేసి మోదీ నాయకత్వాన్ని బలపర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే మంద ఐలయ్య, ఉమ్మడి వరంగల్ పూర్వ అధ్యక్షులు వంగాల సమ్మిరెడ్డి, జమ్మికుంట జెడ్పిటిసి శ్రీరాం శ్యాం, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు

● ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎంపీలు టచ్‌లో ఉన్నారన్న బండి
● ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని వ్యాఖ్య
● బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే ఎన్డీయేలో చేర్చుకోలేదన్న బండి సంజయ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పలువురు బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు తమతో టచ్లో ఉన్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎనిమిది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఆ పార్టీకి చెందిన ఐదుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు పార్టీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆయన శుక్రవారం మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్తో పొత్తు ఉండదని తేల్చి చెప్పారు. ఆ పార్టీతో తమకు ఎలాంటి పొత్తు లేదని కానీ కేసీఆర్ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. అవినీతి పార్టీలతో ప్రధాని మోదీ ఎలాంటి పరిస్థితుల్లోనూ పొత్తు పెట్టుకోరన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే ఎన్డీయేలో చేర్చుకోలేదని... ఇక ఇప్పుడు చేర్చుకుంటామా? అని ప్రశ్నించారు. ఆ పార్టీ సిట్టింగ్ ఎంపీలు పక్కదారులు చూసుకుంటున్నారన్నారు. పొత్తులు అనేది కేవలం కేసీఆర్ సృష్టి అన్నారు. గొర్రెలు, కాళేశ్వరం అవినీతి గురించి కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని కానీ కేసులు ఎందుకు పెట్టడం లేదో చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును ముందు బీజేపీ నేతలు వెళ్లి చూశారు. సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి ఫిర్యాదు చేశామన్నారు. రిపోర్ట్ కూడా ఇచ్చినట్లు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకూ పనికిరాదని సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్ట్ ఇచ్చిందన్నారు.

పోలీసులు ఉన్నదే ప్రజల కోసం...

## పోలీస్ స్టేషన్‌కు ఎవరూ సరదాగా రారు

● పోలీసుల ప్రవర్తనాశైలి మారాల్సి ఉందన్న హైకోర్టు ● ఫిర్యాదుదారులను భయాందోళనకు గురి చేస్తున్నారని వ్యాఖ్య ● పోలీస్ విధులను గుర్తు చేసేలా

తెలంగాణ: పోలీసులపై తెలంగాణ హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ ఇకపై ఎవరూ కోర్టులకు రాకుండా చూడాలని పోలీసులకు సూచించింది. పోలీసుల ప్రవర్తనాశైలి మారాల్సి ఉందని సూచించారు. ఫిర్యాదుదారులను భయాందోళనకు గురి చేస్తున్నారని హైకోర్టు వ్యాఖ్యానించింది. పోలీసులు ఉన్నదే ప్రజల కోసమని గుర్తించాలని పేర్కొంది. పోలీస్ విధులను గుర్తు చేసేలా అవగాహనా తరగతులు నిర్వహించాలని డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది. పోలీస్ స్టేషన్కు ఎవరూ సరదాగా రారని చురక అంటించింది. ఎఫ్ఐఆర్ నమోదు చేయించడం ప్రజలకు చాలా కష్టంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేసింది.



## మీరు చొక్కాలు మడతేస్తే మేం కుర్చీ మడతపెడతామన్న లోకేశ్

● ఇక్కడున్న సింహాసనం అంటూ అంబటి కౌంటర్
● సింహాసనం అయితే దాని మీదున్న శునకాన్ని తరిమేస్తామన్న బుద్ధా

ఆంధ్రప్రదేశ్: మీరు చొక్కాలు మడతేస్తే మేం కుర్చీ మడతపెడతాం అంటూ నారా లోకేశ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి అంబటి రాంబాబు కౌంటర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇక్కడున్నది సింహాసనం... కుర్చీ కాదు మడతపెట్టడానికి... అంటూ అంబటి బదులిచ్చారు. ఇప్పుడు అంబటి రాంబాబు వ్యాఖ్యలకు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బుద్ధా వెంకన్న స్పందించారు. మేం కూడా అదే చెబుతున్నాం అంబటీ... కుర్చీ అయితే మడతపెడతాం... సింహాసనం అయితే... దాని మీదున్న శునకాన్ని తరిమేస్తాం... ఇది ఓకేనా? అంటూ బుద్ధా చురక అంటించారు. వైసీపీ పనైపోయిందంటూ హ్యాష్ ట్యాగ్ పెట్టారు.



# పింగళి వెంకయ్య సేవలు చిరస్మరణీయం

● దేశ ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిఉంటారు ● చారిత్రక జగ్గయ్యపేట ప్రాంతంలో 150 అడుగుల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినందుకు చాలా సంతోషంగా ఉంది ● జాతీయ పతాకం ఏర్పాటుకు కృషిచేసిన ఎమ్మెల్యే సామినేని ఉదయభానుకు ప్రత్యేక అభినందనలు ● రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య సేవలు చిరస్మరణీయమని, దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డు, విష్ణుప్రియనగర్ తిరంగా పార్కులో శుక్రవారం జరిగిన 150 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ సతీమణి సమీర నజీర్, ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని), ఎమ్మెల్సీ ఎం.అరుణ్కుమార్, జగ్గయ్యపేట శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జగ్గయ్యపేట మునిసిపల్ ఛైర్మన్ రంగావురం రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు. పింగళి వెంకయ్య మనుమడు జీవీఎన్ నరసింహం దంపతులు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ దేశంలో అతి ఎత్తయిన 418 అడుగుల జాతీయ పతాకం అటారీ–వాఘా సరిహద్దు వద్ద ఉందని, ఇప్పుడు చారిత్రక ఔన్నత్యం కలిగిన జగ్గయ్యపేటలో 150 అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన శ్రీ పింగళి వెంకయ్య గారు జాతి గౌరవానికి ప్రతీక అయిన జాతీయ పతాకాన్ని రూపొందించడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. 1918 నుంచి 1921 వరకు జరిగిన కాంగ్రెస్ సమావేశాల్లో పింగళి వెంకయ్య జెండా ప్రస్తావన తీసుకొచ్చారని.. ఎట్టకేలకు మహాత్మా గాంధీ ఆశయాలు, ఆకాంక్షలకు అందివచ్చుకొని వెంకయ్య రూపొందించిన జెండా మన జాతీయ పతాకమైందని వివరించారు.

75 ఏళ్ల స్వాతంత్ర్య సంబరాలను పురస్కరించుకొని నిర్వహించిన ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని.. ఈ సందర్భంగా పింగళి వెంకయ్య గారికి దేశమంతా ఘన నివాళులు అర్పించినట్లు తెలిపారు. ప్రజల్లో దేశ భక్తిని ఐక్యతను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని ఇటీవల గొప్పగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ సంకల్ప సిద్ధి దిశగా దేశ ప్రజలకు పిలుపునిచ్చారని... 2047 నాటికి భారత్ను అభివృద్ధి చెందిన దేశంగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆయన స్పష్టం చేశారని పేర్కొన్నారు. చారిత్రక ఔన్నత్యానికి నిలయంగా ఉన్న జగ్గయ్యపేట ప్రాంతంలో 150 అడుగుల ఎత్తయిన జాతీయ పతాకాన్ని ఏర్పాటుచేయడంలో విశేష కృషిచేసిన శాసనసభ్యులు సామినేని ఉదయభానుకి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు.

ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) మాట్లాడుతూ తెలుగుజాతి గర్వపడేలా ఇంత గొప్పగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం చాలా ఆనందం కలిగిస్తోందని పేర్కొన్నారు. భిన్న భాషలు, మతాలు, సంస్కృతీ సంప్రదాయాలకు నెలవైన భారత దేశ ప్రజలను జాతీయ పతాకం ఐక్యంగా ఉంచుతోందని, అంత గొప్పదైన 150 అడుగుల జాతీయ పతాకాన్ని జగ్గయ్యపేటలో ఆవిష్కరించడం సంతోషకరమన్నారు. జాతీయ పతాక రూపకర్త అయిన పింగళి వెంకయ్య మన తెలుగు వ్యక్తి కావడం మన అదృష్టమన్నారు. సుందర జగ్గయ్యపేట లక్ష్యంగా అయిదేళ్లుగా స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను గొప్ప కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. పింగళి వెంకయ్య వంటి స్వాతంత్ర్య వీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్న శాసనసభ్యులు సామినేని ఉదయభానుకు అభినందనలు తెలియజేస్తున్నట్లు ఎంపీ కేశినేని శ్రీనివాస్ అన్నారు.

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ 150 అడుగుల త్రివర్ణ పతాక ఆవిష్కరణ జరిగిన ఈ రోజు గొప్ప రోజని, తెలుగుజాతికి, ఎన్టీఆర్ జిల్లాకు లభించిన అదృష్టమని పేర్కొన్నారు. జెండా వెంకయ్యగా గుర్తింపు సాధించిన మన పింగళి వెంకయ్య ని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన రాష్ట్ర గవర్నర్కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను కృషి ఫలితమే ఈ త్రివర్ణ పతాకమని పేర్కొన్నారు. జాతీయ జెండా ఔన్నత్యాన్ని కలెక్టర్ డిల్లీరావు సభలో క్షుణ్నంగా వివరించారు. 150 అడుగుల జాతీయ పతాక ఆవిష్కరణ మహోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పింగళి వెంకయ్య మనుమడు జీవీఎన్ నరసింహం దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ గింజపల్లి వెంకటరావు, ఆర్డీవో సాయిబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సీఎం జగన్‌మోహన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ఏపీ జీఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాకర్ల వెంకట్రామి రెడ్డి తో కలిసి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిసి పలు ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల ను సీఎం దృష్టికి తీసుకు వెళ్లారు. సీఎం అన్నింటికి సానుకూలంగా స్పందించారు. అలానే సీఎం చంద్రశేఖర్ రెడ్డికి కొన్ని సూచనలు కూడా చేశారు. ముఖ్యమంత్రి చెప్పినట్లు ముందుకు వెళ్తామని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలి

జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫిబ్రవరి 25న జరగబోయే ఎ.పి.పిఎస్సీ గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 5 వేల మందికి పైగా అభ్యర్థులు రాస్తున్న ఈ పరీక్షకు బ్యాంక్ క్లరికల్ పరీక్ష అడ్డురావడంతో, అభ్యర్థులు సందిగ్ధంలో ఉన్నారని జైభారత్ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు. ఇటీవల వెలువడిన ఎస్.బి.ఐ క్లర్క్ మెయిన్స్ పరీక్ష తేదీ కూడా ఫిబ్రవరి 25 తేదీనే కావడంతో చాలా మంది అభ్యర్థులు ఏదో ఒక్క పరీక్షనే ఎంచుకునే దుస్థితి నెలకొందన్నారు. ఆరేళ్ళ తర్వాత వచ్చిన గ్రూప్–2 నోటిఫికేషన్ కోసం ఎందరో ఎదురు చూస్తున్నారని, ఇక 2019 తరువాత ఎస్.బి.ఐ. క్లర్క్ నోటిఫికేషన్ రావడం మళ్ళీ ఇవుడే అని జేడీ చెప్పారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం, ఏపీపీఎస్ యంత్రాంగం వెంటనే స్పందించి, పరీక్ష తేదీ వాయిదా వేయాలని కోరారు. అభ్యర్థులకు వచ్చిన ఈ రెండు అవకాశాలను ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఉద్యోగులకు వెంటనే ఐఆర్ ప్రకటించాలి

● ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామి ప్రకారం బకాయిలు చెల్లించాలి ● కాంట్రాక్టు ఉద్యోగులకు క్రమబద్ధికరణ ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలి ● ఔట్ సోర్సింగు ఉద్యోగులకు జీతాలు పెంచాలి
● ఉద్యోగుల ఆర్థిక అంశాలపై ప్రభుత్వ తక్షణమే స్పందించాలి ఉద్యోగుల ప్రయోనాల కోసమే ఏపీ జేఏసీ అమరావతి



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : గత మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో ఉద్యోగ సంఘాలతో చర్చించిన అంశాలపై ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే తెలియజేయాలని ఏపిజేఏసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, పలిశెట్టి దామోదరరావు డిమాండ్ చేశారు. పెన్షనర్లకు అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ ను 7 నుండి 10శాతం, 12 నుండి 15 శాతానికి పెంచాలని, రెండు పాత (1.1.2023 1.7.2023 ) డిఏ లు వెంటనే ప్రకటించాలని కోరారు. సోమవారం జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో చర్చించిన అంశాలపై వెంటనే ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించకపోతే, ఈ నెల 22వ తేదీ జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించి ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని ఏపిజేఏసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, పలిశెట్టి దామోదరరావు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యయ,రిటైర్డు,కాంట్రాక్టు, ఔట్ సోర్సింగు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతం కృషిచేస్తున్న ఏపిజేఏసి అమరావతి రాష్ట్రకమిటి ఆద్వర్యంలో గత ఏడాది 92 రోజులుగా ఉద్యమం చేసిన సందర్భంలో వివిధ శాఖల ఉద్యోగులకు చెందిన 39 ఆర్థికేతర సమస్యలు పరిష్కరించబడ్డాయన్నారు. సుమారు 6000 కోట్ల రూపాయలు ఉద్యోగులకు చెందిన బకాయిలు చెల్లింపులు చేసినప్పటికీ, ఇంకా మిగిలి ఉన్న వేల కోట్ల బకాయిలు చెల్లింపులలో ఇప్పటికే ప్రభుత్వం అనేక సార్లు హామీ ఇచ్చినప్పటికీ ప్రయోజనం లేదన్నారు. శుక్రవారం విజయవాడ రెవిన్యూభవన్ లో ఏపిజేఏసి అమరావతి అత్యవసర స్టేట్ సెక్రటేరియట్ సమావేశం ఛైర్మన్ బొప్పరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ గత సోమవారం వెలగపూడి సచివాలయంలో మంత్రి వర్గ ఉపసంఘంతో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు, మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు తెలిపిన అంశాల ప్రకారం ఉద్యోగులకు సుమారు 20 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాలని, మార్చి నెలాఖరు నాటికి జీ పీ యాఫ్ /సరెండర్ లీవులు / మెడికల్ రీయంబర్స్మెంట్ తదితర సుమారు రూ. 5000 కోట్లు వరకు చెల్లిస్తామని చెప్పారు. ఐఆర్ చెల్లించాల్సిందేనని పట్టుబట్టగా ముఖ్యమంత్రితో చర్చించి వెంటనే తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో ఉద్యమ కార్యచరణను ప్రకటిస్తామని ఏపిజేఏసి అమరావతి స్టేట్ ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు,సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు, అసోసియేట్ ఛైర్మన్ టివి ఫణి పేర్రాజు , కోశాధికారి వి.వి.మురళి కృష్ణనాయుడు తెలిపారు. ఈసమావేశంలో ఏపిజేఏసి అమరావతి రాష్ట్ర నాయకులు డా.డి.జయధీర్, యస్. మల్లేశ్వరరావు, వి.అర్లయ్య, బి.కిశోర్ కుమార్, జి.జ్యోతి, డి.జే. ప్రసాద్, కె.రమేష్ కుమార్, డా. టి.జయప్రకాష్, వి.పాపా రావు, మహిళా విభాగం ఛైర్ పర్సన్ పారేలక్ష్మి, ప్రధాన కార్యదర్శి పొన్నూరు విజయలక్ష్మి, రెవిన్యూఅసోషియేషన్ యస్టీఆర్ జిల్లా నాయకులు డి.శ్రీనివాస్, బత్తిన రామకృష్ణ పాల్గొన్నారు.

## ఏపీ పోలీసులపై షర్మిల మండిపాటు

సత్తెనపల్లి ఘటనపై వెంటనే స్పందించాలని డిమాండ్



అమరావతి... సత్తెనపల్లిలో యూత్కాంగ్రెస్పై జరిగిన దాడిని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఖండించారు. ఏపీలో పోలీసులు వైకాపా కండువా లేని కార్యకర్తలు అని విమర్శించారు. సత్తెనపల్లిలో యూత్కాంగ్రెస్ నాయకులపై పోలీసులు, వైకాపా గూండాలు దాడి చేశారు అన్నారు. పోలీసులు ప్రజల కోసం పని చేయాలి.. కాని ఏపీలో మాత్రం అధికార పార్టీ అడుగులకు మడుగులు ఒత్తడం కోసమే పోలీసులు ఉన్నారు అంటూ ట్విటర్ ద్వారా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసిస్తే గొంతు నులిమి చంపాలని చూడటంతో పాటు బూట్లతో తొక్కిస్తారా అని మండిపడ్డారు. వైకాపా గూండాలను పక్కన పెట్టి మరీ దాడులు చేయిస్తున్నారు.. మీరు పోలీసులా లేక వైకాపా కిరాయి గూండాల అని నిలదీశారు. ఇష్టారాజ్యంగా కొట్టడానికి మీకు హక్కులు ఎవరిచ్చారు అని పోలీసులపై విరుచుకుపడ్డారు. ఏపీలో పోలీసులు కండువా లేని వైకాపా కార్యకర్తలు అని విమర్శించారు. సత్తెనపల్లి ఘటనలో తమ నాయకులను విచక్షణారహితంగా కొట్టిన పోలీసు సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేస్తూ.. డీజీపీ వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.

ముగ్గురు వైసిపి

# రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం


● రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి యం. విజయరాజు
● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా సమక్షంలో నామినేషన్ల పరిశీలన



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఖాళీ అయిన 3 రాజ్యసభ సీట్లకు వైసిపి తరవున నామినేషన్లు దాఖలు చేసిన ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉండడంతో వాటిని ఆమోదించినట్టు రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి యం. విజయరాజు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం అసెంబ్లీ భవనంలో రాజ్యసభ ఎంపి అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన కార్యక్రమం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా, ఆయా అభ్యర్థుల తరవున హాజరైన ప్రతినిధుల సమక్షంలో జరిగింది. వైసిపి తరవున రాజ్యసభ ఎంపి అభ్యర్థులుగా గొల్ల బాబూరావు, వై.వి సుబ్బారెడ్డి, మేడా రఘునాథరెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లు పరిశీలించగా ముగ్గురు అభ్యర్థ వారి నామినేషన్లతో అవసరమైన పలు డాక్యుమెంట్లన్నీ పూర్తి స్థాయిలో సక్రమంగా సమర్పించడంతో ఆముగ్గురు అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించినట్టు రిటర్నింగ్ అధికారి విజయరాజు వెల్లడించారు.కాగా స్వతంత్ర అభ్యర్థిగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన పెమ్మసాని ప్రభాకర్ నాయుడు నామినేషన్ దాఖలు చేయగా ఆయనకు కనీసం 10 మంది ఎంఎల్ఏల మద్దత్తు కూడిన పత్రాన్ని సమర్పించక పోవడంతో నామినేషన్ల పరిశీలనలో ఆతని నామినేషన్ ను తిరస్కరించినట్టు ఆర్ ఓ విజయరాజు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి పివి సుబ్బారెడ్డి, డిప్యూటీ సెక్రటరీ వనితా రాణి, అభ్యర్థుల తరవున వారి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఫైబర్‌నెట్ స్కామ్ కేసు..

సీఐడీ చార్జిషీట్‌లో ఏ-1గా చంద్రబాబు



అమరావతి: ఏపీ ఫైబర్నెట్ స్కామ్ కేసులో సీఐడీ చార్జీషిట్ దాఖలు చేసింది. ఈ మేరకు ఏసీబీ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది సీఐడీ. ఈ చార్జిషీట్లో ఏ–1గా చంద్రబాబు, ఏ–2గా వేమూరి హరికృష్ణ, ఏ–3గా కోగంటి సాంబశివరావులను పేర్కొంది. టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి దోపిడీ పర్వంలో ఫైబర్నెట్ కుంభకోణం ఒకటి. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఫైబర్ నెట్ ప్రాజెక్టులో పచ్చ ముఠా అడ్డగోలు అవినీతికి పాల్పడింది.

## బాలరాముడి దర్శనం

రోజూ గంట విరామం

అయోధ్య: ఉత్తరప్రదేశ్ అయోధ్యలో బాల రాముడి ని దర్శించుకొనేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. దేశ, విదేశాల నుంచి తరలివచ్చే భక్తజనం రద్దీ దృష్ట్యా ఇప్పటికే ఆలయ దర్శన వేళల్లో మార్పు చేసిన ట్రస్టు.. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. అయోధ్య రామ్లల్లా ఆలయంలో బాలరాముడి దర్శనానికి రోజూ గంట పాటు విరామం ఇవ్వనున్నట్లు ఆలయ ముఖ్య పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ వెల్లడించారు. దీంతో బాల రాముడికి విశ్రాంతి ఇచ్చేలా శుక్రవారం నుంచి రోజూ మధ్యాహ్నం 12.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంట వరకు ఆలయ ద్వారాలు మూసివేసి ఉంచుతారు. రామ్లల్లా ఐదేళ్ల బాలుడు. ఇన్ని గంటల పాటు మెలకువగా ఉండటం వల్ల పడే ఒత్తిడిని తట్టుకోలేరు. అందువల్ల బాల రాముడికి కొంత విశ్రాంతి ఇచ్చేందుకు రోజూ గంట సేపు ఆలయ తలుపులు మూసివేయాలని ట్రస్ట్ నిర్ణయించింది. దీంతో మధ్యాహ్నం 12:30 నుంచి 1:30 గంటల వరకు ఆ దేవతామూర్తికి విశ్రాంతి దొరుకుతుంది అని ఆచార్య సత్యేంద్ర దాస్ తెలిపారు. జనవరి 22న రామ్లల్లా ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత భక్తులు పెద్దసంఖ్యలో అయోధ్యకు తరలివస్తుండటంతో గతంలో ఉన్న దర్శనవేళల్ని మార్పు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం స్వామి వారికి సుప్రభాత సేవా కార్యక్రమాలు తెల్లవారుజామున 4 గంటలకే ప్రారంభమవుతున్నాయి. ఆ తర్వాత ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు రాములోరి దర్శనం కోసం భక్తజనాన్ని అనుమతిస్తున్నారు.





రసకందాయంలో

# రాజకీయం

మళ్లీ తెరపైకి సెంటిమెంట్

● నీటి యుద్ధం -పార్టీలు సిద్ధం
● ఎత్తులకుపై ఎత్తులతో ఊపందుకున్న రగడ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న సమయంలో నీటి ప్రాజెక్టులను తెలంగాణలో ప్రధాన పార్టీలు తెరమీదికి తెస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికలు ముంచుకొచ్చే అవకాశం ఉండడంతో తెలంగాణలో అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ లు నీటి ప్రాజెక్టుల అంశంపై మాటల యుద్ధానికి దిగాయి. పార్లమెంట్ ఎన్నికల్లో ఈ అంశాన్ని ప్రచార అస్త్రంగా మార్చుకొనేందుకు రెండు పార్టీలు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అదే సమయంలో సెంటిమెంట్ ను ఇందుకు జత చేయనున్నాయి. నీటి ప్రాజెక్టుల అంశంపై రెండు పార్టీలు పైచేయి సాధించే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో పార్లమెంట్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో మూడు పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. బీఆర్ఎస్ పార్టీ 9 స్థానాల్లో , బీజేపీ నాలుగు స్థానాల్లో, ఎంఐఎం ఒక్క స్థానంలో గెలుపొందింది. 2019 పార్లమెంట్ ఎన్నికలు జరగడానికి కొన్ని మాసాల ముందే 2018లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నికల్లో తెలంగాణలో అప్పట్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధికారంలోకి వచ్చింది. 2023 నవంబర్ మాసంలో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించారని బీఆర్ఎస్ ఆరోపిస్తుంది. అయితే కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగించలేదని కాంగ్రెస్ సర్కార్ చెబుతుంది. తెలంగాణ అసెంబ్లీలో ఈ విషయమై తీర్మానం కూడ చేసింది. ఈ తీర్మానానికి అన్ని పార్టీలు మద్దతు ప్రకటించాయి. కృష్ణా నదిపై ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తే రాష్ట్రానికి నష్టమని బీఆర్ఎస్ వాదిస్తుంది. అయితే కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను గత ప్రభుత్వమే కేటాయించిందని అసెంబ్లీలోనే తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆరోపించారు.

కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి కాంగ్రెస్ సర్కార్ అప్పగించడాన్ని నిరసిస్తూ నల్గొండ వేదికగా రెండు రోజుల క్రితం బీఆర్ఎస్ బహిరంగ సభను నిర్వహించింది. రాష్ట్రానికి నీటి కేటాయింపుల విషయంలో అన్యాయం చేస్తే ఊరుకోబోమని కేంద్రానికి కేసీఆర్ వార్నింగ్ ఇచ్చారు. ఈ సభలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై కూడ కేసీఆర్ మండిపడ్డారు. ఎన్నికలకు ముందే కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉన్న మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుంది. మేడిగడ్డ బ్యారేజీపై సిట్టింగ్ జడ్జి విచారణకు హైకోర్టును కోరడం జరిగింది. అయితే జడ్జిల కొరత ఉన్నందున రిటైర్డ్ జడ్జిని విచారణకు తీసుకోవాలని హైకోర్టు చీఫ్ జస్టిస్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై ఏం చేయాలనే దానిపై ఆలోచిస్తుంది. మరో వైపు మేడిగడ్డ బ్యారేజీ విషయంలో విజిలెన్స్ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. విజిలెన్స్ మధ్యంతర నివేదిక ప్రభుత్వానికి చేరింది. రెండు రోజుల క్రితం ఎమ్మెల్యేలను మేడిగడ్డకు ప్రభుత్వం తీసుకెళ్లింది. బీజేపీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఈ టూర్ కు దూరంగా ఉన్నారు. గత ఏడాది నైరుతి రుతుపవనాల ప్రారంభంలో కృష్ణా పరివాహక ప్రాంతంలో ఆశించినంతగా వర్షాలు కురవలేదు. దరిమిలా శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు నీరు చేరలేదు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగిస్తే బోర్డు చెప్పినట్టే వినాల్సిన పరిస్థితి నెలకొంటుందని బీఆర్ఎస్ వాదిస్తుంది. అదే జరిగితే రాష్ట్రానికి నష్టమని ఆ పార్టీ చెబుతుంది. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగించినట్టుగా బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలైంది. పార్లమెంట్ ఎన్నికల్లో మెరుగైన సీట్లను దక్కించుకోవాలని ఆ పార్టీ భావిస్తుంది. ఈ క్రమంలోనే ప్రాజెక్టుల అంశాన్ని బీఆర్ఎస్ తెరమీదికి తెచ్చింది. బీఆర్ఎస్ రాష్ట్రంలో అధికారం కోల్పోగానే కాంగ్రెస్ ప్రభుత్వం నష్టం చేసిందనే ప్రచారం బీఆర్ఎస్ చేస్తుంది. రాజకీయంగా ఈ ప్రచారం గులాబీ పార్టీకి ఏ మేరకు కలిసి వస్తుందోననేది పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు తేల్చనున్నాయి. ఇదిలా ఉంటే మేడిగడ్డ అంశాన్ని తీసుకొని బీఆర్ఎస్ సర్కార్ ఏం చేసిందనే విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ భావిస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ సర్కార్ ఏం చేసింది, ప్రజా ధనం ఎలా దుర్వినియోగం చేసిందనే అంశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ భావిస్తుంది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా జగన్ సర్కార్ కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ కు తరలించేందుకు చేసిన ప్రయత్నాలను కేసీఆర్ సర్కార్ అడ్డుకోని విషయాన్ని కాంగ్రెస్ సర్కార్ తెరమీదికి తెచ్చింది.ఈ విషయమై ఏపీ అసెంబ్లీలో జగన్ ప్రసంగ వీడియోను కూడ నీటిపారుదల శాఖ మంత్రి అసెంబ్లీలో ప్రదర్శించారు. నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై సెంటిమెంట్ ను రగిల్చేందుకు రెండు పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయి.

ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ కోసం

## గతంలోనే డిమాండ్ చేశాం

● ఓబీసీ మంత్రిత్వ శాఖపై రెండుసార్లు తీర్మానాలు చేసి పంపించామన్న కేటీఆర్
● ప్రధాని నరేంద్ర మోదీకి కూడా విజ్ఞప్తి చేసినట్లు వెల్లడి
● ఓబీసీ శాఖ పెడితే బీసీలకు రూ.2 లక్షల కోట్లు అయినా వస్తాయని వెల్లడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖను పెట్టాలని తాము గతంలోనే డిమాండ్ చేశామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. కుల గణన తీర్మానంపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... ఓబీసీ మంత్రిత్వ శాఖపై రెండుసార్లు తీర్మానాలు చేసి పంపించామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి కూడా విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ఓబీసీ శాఖ పెడితే బీసీలకు రూ.2 లక్షల కోట్లు అయినా వస్తాయన్నారు. చట్టబద్ధత ఉంటేనే ఈ కార్యక్రమం ఫలవంతం అవుతుందన్నారు. కులగణనపై న్యాయ విచారణ కమిషన్ అయినా వేయాలన్నారు. ఈ బిల్లు కోసం అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలని కోరారు.

# అబుదబీలో అద్భుత ఆలయం



## భారత ప్రధాని ఆరంభించిన హిందూ దేవాలయం

## ఫిబ్రవరి 18 నుంచి భక్తులకు సందర్శనీయం

**అరబ్బుల నేలపై తొలి హిందూ టెంపుల్ పురుడు పోసుకుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో నిర్మితమైన అతిపెద్ద హిందూ ఆలయం ప్రారంభమైంది. బోచాసన్‌వాసీ శ్రీ అక్షర్ పురుషోత్తమ్ స్వామినారాయణ్ సంస్థ (బీఏపీఎస్) ఈ దేవాలయాన్ని నిర్మించింది. ఇది అబుదాబిలో తొలి రాతి హిందూ దేవాలయం కావడం విశేషం. భారత్, అరబ్ దేశాలు సంయుక్తంగా ఈ ఆలయాన్ని నిర్మించాయి. హిందూ మతంలోని వైష్ణవుడైన స్వామి నారాయణ సంప్రదాయానికి చెందిన బోచసన్యాసి అక్షర్ పురుషోత్తం స్వామి నారాయణ సంస్థ (బీఏపీఎస్) ఈ ఆలయాన్ని నిర్మించింది. అయితే ఈ గుడికి సంబంధించిన ప్రత్యేకలేంటి? ఎన్ని కోట్లతో నిర్మించారో తెలుసుకుందాం.**



యూఏఈలోని ఏడు ఎమిరేట్స్‌కు ప్రతిరూ పాలుగా చెప్తారు. మిడిల్ ఈస్ట్ అవార్డ్స్‌లో ఈ ఆలయం 2019 సంవత్స రానికి ఉత్తమ మెకానికల్ ప్రాజెక్ట్‌గా, 2020 సంవత్సరానికి ఉత్తమ ఇంటీరియర్ డిజైన్ కాన్సెప్ట్‌గా ఎంపికైంది. ఈ ఆలయం ఫిబ్రవరి 18 నుంచి ప్రజల సందర్శనార్థం తెరుస్తారు.

అరబ్బుల నేలపై తొలి హిందూ టెంపుల్ పురుడు పోసుకుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో నిర్మితమైన అతిపెద్ద హిందూ ఆలయం ప్రారంభమైంది. బోచాసన్‌వాసీ శ్రీ అక్షర్ పురుషోత్తమ్ స్వామినారాయణ్ సంస్థ (బీఏపీఎస్) ఈ దేవాలయాన్ని నిర్మించింది. ఇది అబుదాబిలో భారతీయత, శిల్పకళ ఉట్టిపడేలా నిర్మితమైంది స్వామినారాయణ్ దేవాలయం. పశ్చిమాసియాలోనే అతిపెద్ద హిందూ ఆలయం ఇది. . ఇక్కడి ప్రార్థనా మందిరంలో ఒకేసారి మూడు వేల మంది భక్తులు ప్రార్థనలు చేసుకునే అవకాశం ఉంది. దీంతో పాటు కమ్యూనిటీ సెంటర్, చిన్న పిల్లల పార్కు వంటివి ఏర్పాటు చేశారు. సనాతన ధర్మంలోని ఎనిమిది గొప్ప లక్షణాలకు చిహ్నంగా దేవాలయ ముఖద్వారాలపై ఎనిమిది శిల్పాలు తీర్చిదిద్దారు. ఈ ఆలయాన్ని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఆలయంలో పూజారులతో కలిసి మోదీ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హిందూ దేవతలకు హారతి ఇచ్చారు. ఆలయ ప్రారంభానికి విచ్చేసిన ప్రధాని మోదీని చూసేందుకు భారత పౌరులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. యూఏఈలోనే గాక మొత్తం మధ్యప్రాచ్యం లోనే పూర్తి హిందూ సంప్రదాయ రీతుల్లో నిర్మితమైన తొలి రాతి ఆలయంగా ఇది గుర్తింపు పొందింది. ఇండియాతో యూఏఈ బలమైన బంధానికి, అలానే ఆ దేశ మత సామరస్యానికి కూడా ప్రతీకగా ఈ ఆలయం నిలవనుంది. ఇక ఈ ఆలయ ప్రారంభోత్సవ వేడుకకు బాలీవుడ్ నటులు అక్షయ్ కుమార్, వివేక్ ఒబెరాయ్, మ్యూజిక్ కంపోజర్ శంకర్ మహదేవన్ హాజరయ్యారు.

**ఆలయ ప్రత్యేకతలు :** ఈ ఆలయంలో ఏడు శిఖరాలున్నాయి. నాగరా సంప్రదాయ శైలిలో దీన్ని నిర్మించారు. ఆలయ ముందు భాగంలో విశ్వవ్యాప్త విలువలు, విభిన్న సంస్కృతుల సామరస్య కథలు, హిందూ ఆధ్యాత్మిక వేత్తలు, వారి అవతారాల వర్ణనలు ఉన్నాయి. ఈ ఆలయం ఎత్తు 108 అడుగులు, పొడవు 262 అడుగులు, వెడల్పు 180 అడుగులు. బయటి ముఖభాగంలో రాజస్థాన్ నుంచి తెచ్చిన గులాబీ ఇసుక రాయిని ఉపయోగించగా.. లోపలి భాగంలో ఇటాలియన్ పాలరాతిని ఉపయోగించారు. ఈ ఆలయంలో రెండు కేంద్ర గోపురాలున్నాయి. డోమ్ ఆఫ్ హార్మోని, డోమ్ ఆఫ్ పీస్‌గా వీటిని పేర్కొంటున్నారు.

### సాక్షిని కావడం నా అదృష్టం

ఈ చారిత్రాత్మక ఘట్టంపై తన సంతోషాన్ని వ్యక్తం చేసిన ప్రధాని మోదీ.. "గత నెలలోనే అయోధ్యలో గొప్ప రామ మందిరం ఏర్పాటు చేయాలనే పురాతన కల నెరవేరింది. రామ్ లల్లా ఆయన భనంలో కూర్చున్నారు.. మొత్తం భారతదేశం, ప్రతి భారతీయుడు ఇప్పటికీ ఆ ప్రేమ భావనలో మునిగిపోయారు. ఈ రోజు అబుదాబిలో లభించిన ఆనందాల వెల్లువతో అయోధ్యలో మా అపారమైన ఆనందం మరింత పెరిగింది. నేను గొప్ప శ్రీరామ మందిరానికి సాక్షిని కావడం నా అదృష్టం. మొదట అయోధ్యలో, ఆపై అబుదాబిలోని ఈ ఆలయానికి.." అని పేర్కొన్నారు. పశ్చిమాసియాలోనే అతిపెద్ద హిందూ దేవాలయమైన ఈ బీఏపీఎస్ ఆలయ నిర్మాణాన్ని సులభతరం చేయడంలో యూఏఈ అధ్యక్షుడు మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ చూపిన ఆసక్తిని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. "2015లో మా మొదటి సమావేశంలో ఇక్కడ దేవాలయం ఉండాలనే ప్రజల కోరికను నేను ప్రస్తావించిన రోజు నుంచి.. కోట్లాది మంది భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చడానికి అవసరమైనంత భూమిని కేటాయించడం నుంచి.. ఆయన అన్నింటికీ సహకరించారు. ఈ గొప్ప ఆలయాన్ని సాకారం చేయడంలో అతిపెద్ద మరియు అత్యంత ముఖ్యమైన పాత్ర ఎవరైనా ఉన్నట్లయితే.. అది నా సోదరుడు హిస్ హైనెస్ షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ తప్ప మరెవరో కాదు" అని ప్రధాని మోదీ అన్నారు. ఇది ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలలో స్థిరమైన మెరుగుదలను చూపుతుందని అన్నారు.

### హిందూ ధర్మం ఉట్టిపడేలా..

యూఏఈ రాజధాని అబుదాబీలో దాదాపు 27 ఎకరాల విస్తీర్ణంలో భారతీయ శిల్పకళా సౌందర్యం, హిందూ ధర్మం ఉట్టిపడేలా.. బాప్స్ స్వామినారాయణ్ సంస్థ ఈ గుడిని నిర్మించింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ దేవాలయానికి ఏడు గోపురాలు ఉన్నాయి. అరబ్ ఎమిరేంట్స్‌లో ఏడు ఎమిరేట్‌లకు ప్రతీకగా ఈ గోపురాలు కట్టారు. రాజస్థాన్ నుంచి దిగుమతి చేసుకున్న పాలరాతిని ఆలయ నిర్మాణానికి వాడారు. వేలాదిమంది శిల్పులు, కార్మికులు దాదాపు మూడేళ్ల కష్టపడి ఈ అద్భుత కట్టడంలో పాలుపంచుకున్నారు. గుడిలో 402 పాలరాతి స్తంభాలని అమర్చారు. ఒక్కో స్తంభంపై దేవతామూర్తులతో పాటు పలు శిల్పాలను చెక్కారు.






భూమి, నీరు, అగ్ని, గాలి, మొక్కలను చెక్కటం ద్వారా మానవ సహజీవనాన్ని తెలియచేశారు.

**నదుల కృత్రిమ ప్రవాహం..** ఆలయ నిర్మాణానికి మొత్తం రూ. 700 కోట్ల రూపాయలు ఖర్చు అయిం ది. గుడి దిగువ భాగంలో గంగ, యమునా నదుల ప్రవాహాన్ని ప్రతి బింబించేలా కృత్రిమ ప్రవాహం ఏర్పాటు చేశారు. ఈ ఆలయం పశ్చిమా సియాలో అతి పెద్ద హిందూ దేవాలయంగా నిలుస్తోంది. ఆలయంలోని రాతిఫలకాలపై రామాయణం, శివపురాణం, భాగవతం, మహా భారతం లాంటి హిందూ పురాణగాథలని చెక్కారు. ఆలయ ప్రాంగణంలో సందర్శకుల కేంద్రాలు, ప్రార్థనా మందిరాలు, ఎగ్జిబిషన్లు, లెర్నింగ్ ఏరి యాలు, పిల్లల క్రీడా ప్రాంతాలు, పార్క్‌లు, ఫుడ్‌కోర్టులు ఉం డ బోతున్నాయి.

**భూకంపాలను తట్టుకునేలా..** భూకంపాలు, ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గుల్ని తట్టుకునేలా ఆలయాన్ని నిర్మించారు. ఆలయంలో పెద్ద సంఖ్యలో సెన్సార్లు ఏర్పాటు చేశారు. ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులపై అవి నిరంతరం డేటా సేకరించేలా అమర్చారు. మొత్తంగా యూఏఈలో తొలి హిందూ ఆలయంగా టెంపుల్ ప్రాముఖ్యత సంపాదించింది.

**ఏ వాల్ ఆఫ్ హార్మోని..** అరబ్ ఎమిరేట్స్‌లోని అతిపెద్ద 3డీ ప్రింటెడ్ గోడలలో ఒకటి. ఆలయ నిర్మాణానికి సంబంధించిన కీలక మైలు రాళ్లను వీడియో రూపంలో ఈ గోడపై ప్రదర్శిస్తారు. సామరస్యం అనే పదం 30 విభిన్న ప్రాచీన, ఆధునిక భాషల్లో రాశారు. ఆలయంలో నిర్మించిన ఏడు శిఖరాలు





**పర్యాటక కేంద్రంగా..** పర్యాటకుల కేంద్రం, ప్రార్థనా మందిరం, ప్రదర్శనలు జరిపే స్థలం, ప్రత్యేకంగా ప్రాక్టీస్ చేసుకునే స్థలం, పిల్లలు ఆడుకునేందుకు ఆటస్థలంతో పాటు వివిధ థీమ్ పార్క్‌లు, తాగునీరు, ఫుడ్ కోర్ట్, బుక్స్, గిఫ్ట్స్ వంటి షాపులు కూడా ఆలయ ప్రాంగణంలో నిర్మించారు. అరబ్ దేశాల్లోనే ఈ దేవాలయమంత పెద్దది మరోటి లేదు. దేవాలయ అధిపతి బ్రహ్మ విహారీదాస్ స్వామి అధ్వర్యంలో ప్రాణ ప్రతిష్ఠ జరుపుకుంటున్న ఈ అతిపెద్ద హిందూ దేవాలయం 18 నుంచి భక్తులకు అందుబాటులోకి రానుంది. ఫిబ్రవరి 15న స్వామి మహారాజ్ సమక్షంలో ప్రజా సమర్పణ సభ జరుగనున్నది. ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే భక్తులు ముందుగా ఫెస్టివల్ ఆఫ్ హార్మోనీ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.




**సనాతన ధర్మంలోని 8 గొప్ప లక్షణాలకు చిహ్నం** " ఈ ఆలయంలోని ఏడు గోపురాలలో రాముడు, శివుడు, జగన్నాథుడు, కృష్ణుడు, స్వామినారాయణ్ (కృష్ణుని పునర్జన్మగా పరిగణించబడుతుంది), తిరుపతి బాలాజీ ,అయ్యప్పతో సహా దేవతా విగ్రహాలు ఉన్నాయి. ఏడు శిఖరాలు యూఏఈలోని ఏడు ఎమిరేట్‌లను సూచిస్తాయి" అని బీఏపీఎస్ అంతర్జాతీయ సంబంధాల అధిపతి స్వామి బ్రహ్మవిహారిదాస్ చెప్పారు. సనాతన ధర్మంలోని 8 గొప్ప లక్షణాలకు చిహ్నంగా దేవాలయ ముఖద్వారాలపై 8 శిల్పాలను చెక్కారు. గంగా, యమున నదులను గుర్తుకు తెచ్చేలా మందిరం చుట్టు పలు శిల్పకళారూపాలను తీర్చిదిద్దారనివిరించారు.





## క్రీడారంగానికి ప్రోత్సాహం : సీఎం రేవంత్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:ఆల్ ఇండియా పోలీస్ డ్యూటి మీట్ లో తెలంగాణ పోలీస్ ఓవరాల్ చాంపియన్ షిప్ (చార్మినార్ ట్రోఫి) సాధించింది. లక్నోలో జరిగిన ఆల్ ఇండియా పోలీస్ డ్యూటి మీట్ లో 5 బంగారు, 7 వెండి పతకాలతో తెలంగాణ పోలీసులు తమ ప్రతిభను చాటారు. ఫోటోగ్రఫీ (బంగారు, వెండి, రన్నర్స్ ట్రోఫి), ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ (బంగారు, వెండి, విన్నర్స్ ట్రోఫి), వీడియో గ్రఫీ (వెండి, రన్నర్స్ ట్రోఫి) విభాగాల్లో పతకాలు సాధించారు. ఉమ్మడి రాష్ట్రంలో 2012 లో పోలీస్ టీం ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించింది. 12 ఏళ్ల తర్వాత తెలంగాణ పోలీస్ విభాగం ఆ రికార్డు సాధించింది. పతకాలు సాధించిన విజేతలను, డిజిపి రవిగుప్తాను, పోలీస్ అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందించారు.

## పోలీసుల ప్రవర్తనాశైలి మారాల్సి ఉందన్న హైకోర్టు

**ఫిర్యాదుదారులను భయాందోళనకు గురి చేస్తున్నారని వ్యాఖ్య**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పోలీసులపై తెలంగాణ హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ ఇకపై ఎవరూ కోర్టులకు రాకుండా చూడాలని పోలీసులకు సూచించింది. పోలీసుల ప్రవర్తనాశైలి మారాల్సి ఉందని సూచించారు. ఫిర్యాదుదారులను భయాందోళనకు గురి చేస్తున్నారని హైకోర్టు వ్యాఖ్యానించింది. పోలీసులు ఉన్నదే ప్రజల కోసమని గుర్తించాలని పేర్కొంది. పోలీస్ విధు లను గుర్తు చేసేలా అవగాహనా తరగతులు నిర్వహించాలని డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది. పోలీస్ స్టేషన్కు ఎవరూ సరదాగా రారని చురక అంటించింది. ఎఫ్ఐఆర్ నమోదు చేయించడం ప్రజలకు చాలా కష్టంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేసింది.

# కులగణన చారిత్రాత్మకం

**● ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం ● విపక్షం తీరు విడ్డూరం ● ఆ రన్నింగ్ కామెంట్రీ ఏంటీ ● కేటీఆర్, కడియం కన్ఫ్యూజ్ చేస్తున్నారు ● అసెంబ్లీలో భట్టి విక్రమార్క**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, కడియం గందరగోళాన్ని సృష్టిస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా దామాషా ప్రకారం సంపదను పంచాలని,సంపద, రాజకీయం, విద్య, అధికారం కొన్నిచోట్ల మాత్రమే కేంద్రీకృతమై వుందన్నారు.
కేటీఆర్, కడియం కన్ఫ్యూజ్ చేస్తుండడం విడ్డూరంగా ఉన్నదని వ్యాఖ్యానించారు. శుక్రవారం అసెంబ్లీలో కులగణనపై భట్టి విక్రమార్క మాట్లాడుతూ సంపద, రాజ్యాధికారం అంతా కొందరికి వస్తుందని రాహుల్ కులగణన ప్రతిపాదన తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కుల గణన చేస్తున్నామని, ఇది చారిత్రాత్మక తీర్మానమని భట్టి వెల్లడించారు. రాష్ట్రంలో వున్న అన్ని వర్గాల వివరాలు సేకరిస్తామని.. ప్రతి ఇంటిని , కులాలను, ఆర్థిక స్థితిగతులను సర్వే చేస్తామని విక్రమార్క చెప్పారు.
సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులకు వునాదిగా కులగణన వుంటుందని .. మార్పు కోరుకునే వాళ్లు మద్దతు ఇవ్వాలని భట్టి కోరారు. కేటీఆర్, కడియం శ్రీహరి కన్ఫ్యూజన్లో వున్నారని .. తీర్మానం క్లియర్గా వుందని విక్రమార్క వెల్లడించారు. కేటీఆర్, కడియం రన్నింగ్ కామెంట్స్ చేస్తున్నారని.. ప్రజలను కన్ఫ్యూజ్ చేయొద్దని ఆయన సూచించారు. జనాభా దామాషా ప్రకారం సంపదను పంచాలని.. సంపద, రాజకీయం, విద్య, అధికారం కొన్నిచోట్ల మాత్రమే కేంద్రీకృతమై వుందన్నారు. సర్వే అయిపోయాక అందరి ఆలోచనలు పరిగణనలోకి తీసుకుని ముందుకు వెళ్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.
అంతకుముందు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం కట్టుబడి పనిచేసేది కాంగ్రెస్ పార్టీయేననారు. మైనార్టీల స్థితిగతులపై అధ్యయనం చేసి రిజర్వేషన్ ఇచ్చామని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. శాస్త్రీయంగా ప్రణాళిక రూపొందించే క్రమంలో సర్వే వుంటుందని , సమగ్ర కుటుంబ సర్వే సభకు ఇచ్చారా అని ప్రశ్నించారు. భేషజాలాలకు పోకుండా సూచనలు ఇవ్వాలని, తీర్మానానికి చట్టబద్ధత లేదన్నట్లు చేయొద్దన్నారు.

## వ్యవసాయ సాంకేతికతలో తెలంగాణను అగ్రస్థానంలో నిలపాలి

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం విషయంలో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలువునిచ్చారు. నగరంలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణలో సీఐఐ అగ్రి టెక్ సౌత్ 2024 నాలుగో ఎడిషన్ను, అగ్రి విజన్ 2024 సదస్సును ఆయన ప్రారంభించారు. ఇలాంటి ఎగ్జిబిషన్లు, సదస్సులను రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, మండలాలు, రైతు వేదికల్లో ఏర్ఆపటుచేసి, రైతుల వద్దకు నేరుగా ఈ పరిజ్ఞానాన్ని తీసుకెళ్లాలని సీఐఐని కోరారు. వ్యవసాయ సాంకేతికత, ఇన్నోవేషన్ల కోసం ప్రత్యేకంగా వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు ఏర్పాటుచేసినా కూడా రైతులు ఈ ఆధునిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించుకుని, ఉత్పాదకత పెంచుకోగలినప్పుడే అసలైన సంతృప్తి దక్కుతుందని ఆయన అన్నారు. రైతులు సంతోషంగా ఉన్నప్పుడే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందని, అందువల్ల ఈ సాంకేతికతలు, ఇన్నోవేషన్లు నేరుగా వారికి ప్రయోజనం కలిగేలా ఉండాలని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వం వ్యవసాయం మీద, రైతుల విషయంలోను బాగా దృఎష్టి సారించిందని నొక్కిచెప్పారు. జిల్లా వ్యవసాయ కార్యాలయాలు, మండల కార్యాలయాలు, రైతువేదికల వంటి వివిధ పరిపాలనా స్థాయిల్లో ఆడియో విజువల్ సౌకర్యాల ఏర్పాటుతో పాటు తాము చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా సీఐఐ తెలంగాణ విభాగం రాష్ట్రంలో వ్యవసాయాన్ని విప్లవాత్మకం చేయడంపై ఒక శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. ఇందులో భాగంగా అగ్రివిజన్ సదస్సులో డిజిటల్ విధానాన్ని విడుదల చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), రిమోట్ సెన్సింగ్, రోబోటిక్స్, వివిధ డిజిటల్ టూల్స్ తెలంగాణలో వ్యవసాయాన్ని ఎలా పునర్నిర్మిస్తాయో శ్వేతపత్రం వివరించింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏకపక్షంగా స్వీకరించడంపై మాత్రమే కాకుండా, స్థిరమైన, ఉత్పాదక, స్థితిస్థాపక వ్యవసాయ వాతావరణాన్ని స్థాపించడానికి దాని సామర్థ్యాలను ఉపయోగించడంపై దృఎష్టి పెడుతుంది. సదస్సులో సీఐఐ తెలంగాణ చైర్మన్, సీఎస్ఆర్ ఎస్టేట్స్ సీఎండీ సి.శేఖర్ రెడ్డి స్వాగతోపన్యాసం చేయగా, అమెరికాలోని కార్నెల్ యూనివర్సిటీలోని కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ లైఫ్ సైన్సెస్ స్కూల్ ఆఫ్ ఇంటిగ్రేటివ్ ప్లాంట్ సైన్స్, ప్లాంట్ బ్రీడింగ్ అండ్ జెనెటిక్స్ ఇంటర్నేషనల్ ప్రొఫెసర్ (ఎమెరిటస్) డాక్టర్ రోనీ కాఫ్మన్ ఇతర వక్తలు ప్రసంగించారు. వారిలో ప్రొఫెసర్ గినిగె అతులా, ప్రొఫెసర్ – కంప్యూటింగ్ ఐసీటీ, వెస్ట్రన్ సిడ్నీ విశ్వవిద్యాలయం; అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజేటీఎస్ఏయూ); తెలంగాణ వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి, తెలంగాణ ఉద్యానశాఖ డైరెక్టర్ కె.అశోక్రెడ్డి, సీఐఐ అగ్రిటెక్ సౌత్ 2024 స్టీరింగ్ కమిటీ చైర్మన్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (పిజెటిఎస్ఎయు) మాజీ ఉపకులపతి డాక్టర్ వి ప్రవీణ్ రావు; సీఐఐ సదరన్ రీజియన్ మాజీ చైర్మన్ అనిల్ కుమార్ వి. ఈపూర్ తదితరులు ఉన్నారు.

# అసెంబ్లీలో కులగణన

**● తీర్మానానికి తెలంగాణ సభ ఆమోదం ● తీర్మానాన్ని ప్రవేశపెట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్ ● స్వాగతించిన అధికార, ప్రతిపక్ష పార్టీలు ● ఇన్ని రోజులు కాలయాపన చేశారని ఆరోపణ ● కెసిఆర్ సర్కార్ బండారాన్ని బయటపెడతామని ప్రకటించిన మంత్రి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కులగణన తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దశాబ్దాలుగా కొన్ని సంవత్సరాలుగా వాయిదా పడుతూ వస్తున్న దీనికి సంబంధించి ఎట్టకేలకు అడుగు ముందుకు పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రాగానే దీనికి సంబంధించి విధానపరమైన నిర్ణయాన్ని సైతం దీనిని ప్రతిష్టాత్మకంగా గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని తాము చేయబోమని అసెంబ్లీ వేదికగా సర్కారు ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్రంలో సమగ్ర కులగణన, సామాజిక, ఆర్థిక ఇంటింటి సర్వేకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ కులగణనతో అన్ని వర్గాలకు న్యాయం చేస్తామన్నారు. కులగణనపై రాజకీయాలు చేయొద్దని ప్రతిపక్షాలకు సూచించారు. కులగణనపై ఎవరికీ అనుమానం అవసరం లేదన్నారు.అన్ని పార్టీల నాయకుల సలహాలు సూచనలు తీసుకుంటామని మంత్రి పొన్నం తెలిపారు. అయితే, నాటి సమగ్ర సర్వే వివరాలు ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. పదేళ్ల బీసీల లెక్కలు తీస్తే బీఆర్ఎస్ బండారం బయటపెడ్తామని అన్నారు. సమగ్ర సర్వే వివరాలు బయటపెడితే తమకు ఖర్చు తగ్గుతుందన్నారు.గత ప్రభుత్వం ఎంబీసీలకు వెయ్యి కోట్లు ప్రకటించి వెయ్యి రూపాయలు కూడా ఖర్చు పెట్టలేదని పొన్నం విమర్శించారు. బలహీన వర్గాల కోసమే తమ పోరాటమని అన్నారు. బీసీ మంత్రిత్వ శాఖ కోసమే తాము పోరాటం చేశామన్నారు. 2011 చట్టం చేయకుండా ఓబీసీలకు కులగణన జరిగిందని పొన్నం ప్రభాకర్ తెలిపారు.కులగణనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ కేంద్రంలో ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ ను కేసీఆర్ అడిగారని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీలో కులగణనపై పెట్టిన తీర్మానాన్ని స్వాగతిస్తున్నామన్నారు. చట్టబద్ధత లేకుంటే కులగణన సఫలం కాదన్నారు. బలహీన వర్గాలకు న్యాయం జరగాలని అందరికీ ఉందని చెప్పారు.బీసీల డిక్లరేషన్లో ఉన్న అన్ని అంశాలను అమలు చేయాలన్నారు. దీనికి చట్టబద్ధత ఉంటేనే చెల్లుబాటు అవుతుందన్నారు. అప్పుడే కులగణన సఫలమవుతుందన్నారు. అసెంబ్లీ సమావేశాలను మరో రెండు రోజులు పొడిగించాలన్నారు. కుల గణనపై బిల్లులు తీసుకురావాలని కేటీఆర్ సూచించారు. రెండు రోజుల్లో బిల్లు ఆమోదించుకుందామన్నారు. అయితే, కులగణనకు చిత్తశుద్ధి అవసరం కానీ,బిల్లు కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## లిక్కర్ స్కామ్ కేసుపై విచారణ

**ఫిబ్రవరి 28కి వాయిదా వేసిన సుప్రీం కోర్టు**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః దిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వేసిన పిటిషన్ పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఫిబ్రవరి 28న విచారణ చేపట్టనున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. నళిని చిదంబరం, అభిషేక్ బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్లతో కాకుండా కవిత పిటిషన్ ప్రత్యేకంగా విచారిస్తామని తెలిపింది. లిక్కర్ కేసులో ఈడీ ఇచ్చిన నోటీసులను కవిత గతేడాది సుప్రీంకోర్టులో సవాలు చేశారు. తనపై ఈడీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశించాలని సుప్రీం కోర్టును కోరారు. ఈ పిటిషన్ ను పరిశీలించిన జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ల బెంచ్ ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. అయితే.. సుప్రీంకోర్టులో మహిళల ఈడీ విచారణ కేసు విచారణ పెండింగ్ లో ఉండటంతో లిక్కర్ కేసులో ఈడీ నోటీసులకు కవిత గైర్హాజరవుతున్నారు.కాగా.. దిల్లీ మద్యం కేసులో భాగంగా గతేడాది మార్చిలో కవితను ఈడీ అధికారులు మూడు రోజుల పాటు సుదీర్ఘంగా విచారించారు. ఈ క్రమంలో ఈడీ కార్యాలయం వద్ద కాకుండా మహిళ కాబట్టి తనను ఇంటి వద్దే విచారించాలని కోరుతూ కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విషయం కోర్టు పరిధిలో ఉన్నందున తాను విచారణకు హాజరు కాలేనని కవిత ఈడీ అధికారులకు సమాచారం ఇచ్చారు. విచారణకు హాజరు కాలేనన్న కవిత సమాధానంపై ఈడీ అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

## ఓటుకు నోటు కేసులో ఆరు నెలల్లో రేవంత్ రెడ్డికి శిక్ష పడటం ఖాయం

**● పాడి కౌశిక్ రెడ్డి ● ఓటుకు నోటు కేసు ట్రయల్ పూర్తయింది... రేవంత్ రెడ్డికి శిక్ష ఖాయమని జోస్యం ● కేసీఆర్పై బీఆర్ఎస్పై రేవంత్ రెడ్డి ఇష్టారీతిగా మాట్లాడటం ● దురదృష్టకరమని వ్యాఖ్య ● కాంగ్రెస్ ప్రభుత్వం అయిదేళ్లు పూర్తి చేసుకోవాలని బీఆర్ఎస్ కోరుకుంటోందని వ్యాఖ్య**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఓటుకు నోటు కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శిక్ష పడటం ఖాయమని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. ఓటుకు నోటు కేసు ట్రయల్ పూర్తయిందని... మరో ఆరు నెలల్లో రేవంత్ రెడ్డికి శిక్ష పడడం ఖాయమని జోస్యం చెప్పారు. కేసీఆర్పైనా, బీఆర్ఎస్పైనా రేవంత్ రెడ్డి ఇష్టారీతిగా మాట్లాడుతున్నారని... ఇది దురదృఎష్టకరమన్నారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను తామే ఇచ్చినట్లుగా కాంగ్రెస్ చెప్పుకోవడం సరికాదన్నారు. అసలు కాంగ్రెస్ ఎప్పుడు అధికారంలోకి వచ్చింది? ఎప్పుడు నోటిఫికేషన్ ఇచ్చింది? ఎప్పుడు భర్తీ చేసింది? అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయిదేళ్లు పూర్తి చేసుకోవాలని బీఆర్ఎస్ కోరుకుంటోందన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి రివర్స్ అయ్యే అవకాశముందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్లో ఏక్నాథ్ షిండే అయ్యేది రేవంత్ రెడ్డే అన్నారు. నిత్యం అబద్దాలు చెప్పడమే పనిగా పెట్టుకున్న వారిని పాథలాజికల్ లయ్యర్ అంటారని... రేవంత్ రెడ్డి అదే కేటగిరీ కిందకు వస్తారన్నారు. హరీశ్ రావుపై కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అధికారం శాశ్వతం కాదని రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు.

## సీఎం గారూ ప్రజా దర్బార్కు ఒక్క రోజేనా

**● బీఆర్ఎస్ దెబ్బకు ప్రజా భవన్కు పరుగులు తీసిన సీఎం రేవంత్ ● మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ఎప్పుడు ప్రజల పక్షాన్నే పోరాడు తుందని మరోసారి రుజువైంది. అందుకు సీఎం రేవంతడ్డి ఉన్న ఫలంగా ప్రజా భవన్కు పరుగులు పెట్టడమే తాజా నిదర్శనం. అసెంబ్లీలో బీఆర్ఎస్ దెబ్బకు సీఎం రేవంతడ్డి నేడు ప్రజాభవన్కు వెళ్లాల్సి వచ్చిందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో కొద్దిసేపు చిట్చాట్చేశారు. ప్రతి రోజు ప్రజాభవన్కు వెళ్తానని ప్రగల్భాలు పలికిన సీఎం అధికారంలోకి వచ్చాక తొలిరోజు మాత్రమే వెళ్లారన్నారు. ఇదే విషయంపై బీఆర్ఎస్ ఆధారాలతో నిలదీశామన్నారు. దీంతో ఈ రోజు హడావుడిగా కేవలం అరగంట ముందు సమాచారం ఇచ్చి వెళ్తున్నారన్నారు. ఇదే విషయం నిన్ననే ప్రజలకు సమాచారమిస్తే చాలా మంది తమ బాధలు చెప్పుకునేందుకు వచ్చేవారని హరీశ్ రావు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పార్టీ పాత్రను హుందాగా పోషిస్తుందన్నారు. ప్రజా సమస్యలపై గళమెత్తుతూ పేదల పక్షాన నిలుస్తామన్నారు.

## బలహీనవర్గాలకు లాభం జరగాలన్నదే మా ఆకాంక్ష

**● బీసీ డిక్లరేషన్లోని అంశాలు అన్నింటినీ అమలు చేయాలి ● అప్పుడే కులగణన సఫలమవుతుంది ● మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బలహీనవర్గాలకు లాభం జరగాలన్నదే తమ ఆకాంక్ష అని ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కులగణనపై తీర్మానం సందర్భంగా జరిగిన చర్చలో ప్రసంగించిన కేటీఆర్.. కుల గణనను స్వాగతిస్తున్నామని చెప్పారు. కులగణనకు తీర్మానం చేస్తే సరిపోదని.. దానికి చట్టబద్ధత ఉండాలని సూచించారు. దీనికోసం బిల్లును తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం అవసరమైతే మరో రెండు రోజులు అసెంబ్లీ సమావేశాలని పొడిగించాలని అన్నారు. కుల గణన కోసం బిల్లు తీసుకొస్తే బీఆర్ఎస్ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతిస్తామని తెలిపారు. బీసీ డిక్లరేషన్లోని అంశాలు అన్నింటినీ అమలు చేయాలని.. అప్పుడే కులగణన సఫలమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.
బలహీనవర్గాలైన బీసీల కోసం మంత్రిత్వ శాఖను పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని కేటీఆర్ అన్నారు. ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ పెట్టాలని గతంలోనే డిమాండ్ చేశామని కేటీఆర్ గుర్తు చేశారు. ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖపై రెండుసార్లు తీర్మానాలు చేసి పంపించామని తెలిపారు. ఓబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీకి కూడా విజ్ఞప్తి చేశామని చెప్పారు. ఓబీసీ శాఖ పెడితే బీసీలకు రూ.2 లక్షల కోట్లు అయినా వస్తాయని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

# సర్కార్కు సవాలే

**● అప్పుల ఊబిలో రాష్ట్ర సర్కార్ ● ఆరు గ్యారంటీలు అమలుకు నోచుకునేదెప్పుడు ● 100 రోజుల్లో పథకాలన్నింటినీ అమలు చేస్తామని ఎన్నికలకు ముందు ప్రకటన ● ఇప్పటికే రెండు నెలల సమయం గడిచిన వైనం ● కేవలం రెండు పథకాల అమలుతోటే కాలం వెళ్లదీస్తోన్న సర్కార్ ● ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాదని, ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పిస్తున్న బీఆర్ఎస్ ● కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్గా మారిన లోక్సభ ఎన్నికలు**




తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో ఆరు గ్యారంటీల పథకాల అమలు కాంగ్రెస్ సర్కార్కు సవాల్గా నిలిచింది. త్వరలో లోక్సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో ఇచ్చిన హామీలు అమలు చేస్తేనే ప్రజలు కాంగ్రెస్ను మరోసారి ఆదరిస్తారన్న విషయం ఆ పార్టీ పెద్దలకు తెలియంది కాదు. ఒకవేళ ఇచ్చిన హామీల అమలులో ఏమాత్రం తాత్సారం జరిగినా..ఆ పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం లేకపోలేదు. తెలంగాణలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే కాంగ్రెస్ సర్కార్పై విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఇక రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చింది. డిసెంబర్ 7న కొలువు దీరిన వెంటనే తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రెండు పథకాలను వెంటనే అమలు చేస్తున్నటు ప్రకటించింది.ఆరోగ్య శ్రీ పరిధిని రూ.10లక్షలకు పెంపు, మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం వంటి రెండు పథకాలను అమలు చేస్తోంది. అధికారంలో చేపట్టి రెండు నెలలు గడిచిపోయినా..మిగతా పథకాల అమలు ఎప్పుడని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ సర్కార్ను ఇరుకునబెట్టేందుకు ప్రయత్నిస్తోంది. ఇక గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పులు మాత్రమే మిగిలాయని, అభివృద్ధి కుంటుబడిందని బీఆర్ఎస్పై ఆరోపణలు గుప్పించి, ప్రజల మధ్యన దోషిగా నిలబెట్టేందుకు కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నిస్తోంది. అంతే ధీటుగా బీఆర్ఎస్ శ్రేణులు స్పందిస్తూ.. రేవంత్కు పాలన చేతకాదని, ఇచ్చిన హామీలను అమలు చేసే యోచన కాంగ్రెస్ సర్కార్కు లేదని ప్రత్యారోపణలు గుప్పిస్తున్నారు. ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిధుల కొరత వెంటాడుతోంది. మరోవైపు ఇచ్చిన హామీల అమలుకు నిధుల సేకరణపై ప్రభుత్వం దృష్టి సారించింది. అలాగే ప్రతిపక్షాల దాడిని తిప్పికొడుతూనే..మరో రెండు పథకాలను అమలు చేసి రాబోయే లోక్ సభ ఎన్నికల్లో సత్తా చాటాని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది.
కాగా.. మహాలక్ష్మి పథకంలో రు. 500 కే గ్యాస్ సిలిండర్ లాంచ్ అవ్వటానికి రంగం సిద్ధమవుతోంది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం అవుననే సమాధానం వినిపిస్తోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సిక్స్ గ్యారెంటీస్ అని కొన్ని పథకాలను హామీ ఇచ్చింది. ఈ సిక్స్ గ్యారెంటీస్ లో రెండు పథకాలు ఆరోగ్యశ్రీ పరిధిని రు.10 లక్షలకు పెంచటంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని అమల్లోకి తెచ్చింది. మిగిలిన నాలుగు హామీల అమలుకు కసరత్తు చేస్తోంది. ఇందులో అర్హులైన పేదలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకంలో గ్యాస్ సిలిండర్ రు. 500కే అందించే పథకం అమలుకు రెడీ అవుతోంది. ఇందులో భాగంగానే ఈనెల 7వ తేదీ నుండి మొత్తం రాష్ట్రంలోని గ్రామాలు, మండలాలతో పాటు పట్టణాల్లో కూడా ప్రభుత్వ యంత్రాంగం ఇంటింటి సర్వే మొదలుపెట్టింది. ఈ సర్వేలో గ్రామ పంచాయితీలోని వార్డు నుండి మున్సిపల్ కార్పొరేషన్లోని వార్డు వరకు ప్రతి వార్డుకు ముగ్గురు చొప్పున సిబ్బంది ప్రతి ఇల్లు తిరుగుతున్నారు. ఇప్పటికే గ్యాస్ వాడుతుంటే గ్యాస్ కంపెనీ పేరు, ఏజెన్సీ అడ్రస్, సర్వీసు నెంబర్, ఖాతాదారుడి మొబైల్ నెంబర్, ఆధార్ కార్డు నెంబర్, రేషన్ కార్డు నెంబర్ లాంటి అనేక వివరాలను సేకరిస్తున్నారు. దీని ఆధారంగా ఖాతాదారులు ఏడాదికి ఎన్ని సిలండర్లు వాడుతున్నారన్న విషయం తెలుస్తుంది. ప్రజాపాలనలో ప్రభుత్వానికి అందిన దరఖాస్తులను ఇంటింటి సర్వే ఆధారంగా ప్రభుత్వం క్రాస్ చెక్ చేస్తోంది. గ్రామస్థాయిలో పంచాయితీ కార్యదర్శి నుండి ఎంపీడీవోలు, ఎంఆర్వోలు, ఆర్డీవోలతో పాటు జిల్లాల కలెక్టర్లు కూడా ప్రత్యేక యాప్ ద్వారా దరఖాస్తులను, ఖాతాదారులను పర్యవేక్షిస్తున్నారు.
ఒకటికి రెండుసార్లు క్రాస్ చెక్ చేసిన తర్వాత నిజమైన అర్హులు ఎవరనే విషయాన్ని ప్రభుత్వాన్ని ఫైనల్ చేయబోతోంది. ఎందుకంటే సిక్స్ గ్యారెంటీస్ పథకాల అమలులో అనర్హులకు అవకాశం లేకుండా చేయాలని ప్రభుత్వం టార్గెట్ గా పెట్టుకున్నది. వివిధ గ్యాస్ ఏజెన్సీల దగ్గర 1.20 కోట్లమంది ఖాతాదారులున్నారు. హెచ్పీసీఎల్ దగ్గర 43.39 లక్షలు, బీపీసీఎల్ దగ్గర 29.04 లక్షలు, ఐఓసీఎల్ దగ్గర 47.96 లక్షల కనెక్షలున్నాయి. ఇవికాకుండా ప్రజాపాలనలో 90 లక్షల మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నారు.
కాబట్టి లబ్దిదారుల ఎంపికలో ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. మరో మూడురోజుల్లో సర్వే అయిపోతోంది. కాబట్టి వీలైనంత తొందరలోనే పథకం అమల్లోకి వస్తుందని అనుకోవచ్చు. లోక్సభ ఎన్నికల లోపు మరో రెండు పథకాలను అమలు చేస్తేనే తెలంగాణ ప్రజలు ఆ పార్టీని ఆదరిస్తరనే విషయం ఆ పార్టీ నేతలకు తెలియంది కాదు..వేచి చూడాల్సిందే మరి.

## సభా కార్యకలాపాలు ఏకపక్షమే



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తీరుపై ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తీవ్ర అసంతృఎప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో కులగణన తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రభుత్వ తీరుపై ఫైర్ అయ్యారు. సభా కార్యకలాపాలను కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా నిర్ణయిస్తుందని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన సభా సాక్షిగా తన అసంతృప్తిని వెల్లగక్కారు. పార్టీలను విశ్వాసంలోకి తీసుకోనప్పుడు బీఏసీ ఎందుకు అని సూటిగా ప్రశ్నించారు. బీఏసీలో చెప్పని అంశాలపై ఎందుకు చర్చ పెట్టారని నిలదీశారు. సభలో బిజినెస్ ఏముంటుందో ముందుగా తెలియడం లేదన్నారు. 13వ తేదీ వరకు మాత్రమే బీఏసీ సమావేశాల్లో చర్చించారన్నారు. ఆ తర్వాత అసెంబ్లీలో ఏం జరుగుతుందో సమాచారం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణనకు తాము మద్దతు ఇస్తున్నామని పేర్కొన్నారు. న్యాయపరమైన సమస్యలు ఎదురుకాకుండా చూడాలన్నారు. అలాగే సమగ్ర సర్వే వివరాలతో ఎవరికి ప్రయోజనం కలిగిందో ప్రభుత్వం వెల్లడించాలన్నారు.


# అక్టోబర్ 10న ఎన్టీఆర్ దేవర



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ లేటెస్ట్ భారీ చిత్రం దేవర. ఈ సినిమాతో ఎన్టీఆర్ మరోసారి మాస్ అవతార్లో తన సత్తా చాటడానికి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్గా నటిస్తోంది. మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కీలక పాత్రలో అలరించబోతున్నారు. డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కించబోతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది. అందులో తొలి భాగం దేవర పార్ట్ 1 ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న విడుదల కాబోతోంది.

దసరా సందర్భంగా దేవర పార్ట్ 1 అక్టోబర్ 10న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కాబోతోన్నట్టుగా మేకర్లు ప్రకటించారు. ఈ మేరకు రిలీజ్ చేసిన పోస్టర్ ఒకటి నెట్టింట్లో అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. ఎన్టీఆర్ పోస్టర్ను చూసి ఫ్యాన్స్ సంబరపడుతున్నారు. ఈ పోస్టర్ చూస్తుంటే యాక్షన్ సీక్వెన్స్ హై లెవెల్లో ఉండబోతోన్నాయని, ఎన్టీఆర్ను మరింత మాస్ కారెక్టర్లో చూపించబోతోన్నారని అర్థమైంది. ఇది వరకే రిలీజ్ చేసిన దేవర గ్లింప్స్ ఏ రేంజ్లో ట్రెండ్ అయిందో.. సోషల్ మీడియాలో ఎలాంటి రికార్డులను క్రియేట్ చేసిందో అందరికీ తెలిసిందే. ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న దేవర చిత్రంలో ఇంకా ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, టామ్ షైన్ చాకో, నరైన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్పై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుద్ సంగీత సారథ్యం వహిస్తుండగా శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్గా, రత్నవేలు సినిమాటోగ్రాఫర్గా, సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనర్గా వర్క్ చేస్తున్నారు.

# లవ్ 65 ట్రైలర్



పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఒకే సమయంలో చాలా సినిమాలను నిర్మిస్తోంది, యూనిక్ కంటెంట్తో చిన్న నుండి మీడియం-రేంజ్ సినిమాలను కూడా రూపొందిస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్, జయప్రద ప్రధాన పాత్రల్లో నటించిన లవ్ 65 అటువంటి సరికొత్త కంటెంట్ ఓరియెంటెడ్ మూవీ. బ్లాక్బస్టర్లను అందించిన దర్శకుడు విఎన్ ఆదిత్య టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ కు దర్శకత్వం వహిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ఈరోజు, మేకర్స్ ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్ ని విడుదల చేశారు. ఆయనకి డెబ్బై నిండాయి. ఆవిడకి ఓ అరవై ఐదుదాక వుంటాయి. ఈ ఇద్దరూ కాలనీ నుండి పారిపోయిన ఆసక్తికరమైన సన్నివేశంతో ట్రైలర్ ప్రారంభమవుతుంది. విచారణలో, వారు ఒకరినొకరు ప్రేమిస్తున్నారని, వారి జీవితాంతం ఒకరితో ఒకరు గడపాలని నిర్ణయించుకున్నారని తేలుతుంది. హిలేరియస్ ఎంటర్ టైన్ మెంట్ తో పాటు, మనసును కదిలించే భావోద్వేగాలు కూడా ఉన్నాయని ట్రైలర్ చూస్తుంటే అర్ధమౌతుంది. ఈ చిత్రంలో కార్తీక్ రాజు, స్పందన, క్రిష్, నిహంత్రీ రెడ్డి, నారాయణరావు, ప్రదీప్, సాయి శ్రీనివాస్, ప్రీతి నిగమ్ ముఖ్య పాత్రలు పోషించగా, అజయ్, సునీల్ ప్రత్యేక పాత్రల్లో కనిపించనున్నారు. సుధీర్ చింటూ కథను అందించగా, లక్ష్మీ భూపాల డైలాగ్స్ అందించారు. శ్యామ్ తుమ్మలపల్లి సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. జునైద్ సిద్ధిఖీ ఎడిటర్. సినిమా త్వరలో విడుదలకు సిద్ధమమౌతుంది.

# నాగ చైతన్య చేతుల మీదుగా ఆరంభం టీజర్ రిలీజ్

మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా ఆరంభం. ఈ సినిమాను ఏవీటీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై అభిషేక్ వి.టి నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్ వి దర్శకత్వం వహిస్తున్నారు. ఒక డిఫరెంట్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఆరంభం సినిమా టీజర్ ను స్టార్ హీరో నాగ చైతన్య ఇవాళ రిలీజ్ చేశారు. టీజర్ ఇంట్రెస్టింగ్ గా ఉందన్న నాగ చైతన్య మూవీ టీమ్ కు బెస్ట్ విశెస్ అందించారు.

హీరో నాగ చైతన్య మాట్లాడుతూ - థ్రిల్లర్, యాక్షన్ ఎలిమెంట్స్ తో ఆరంభం టీజర్ చాలా ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. కొన్ని క్యారెక్టర్స్ లో గ్రే షేడ్స్ ఉన్నాయి. సినిమాటోగ్రఫీ, మ్యూజిక్ కొత్తగా ఉన్నాయి. టీజర్ బ్యాక్ గ్రౌండ్ లో రామాయణ స్టోరీ నెరేట్ చేస్తూ ఇంటర్ కట్స్ లో వేసిన విజువల్స్ తో టీజర్ డిఫరెంట్ గా కట్ చేశారు. ఆరంభం మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

ఇప్పటిదాకా వినని ఒక కథ చెబుతానంటూ ఒక మహిళ చెప్పే కథతో ఆరంభం టీజర్ మొదలైంది. శ్రీరాముడు తన అవతారం చాలించి వైకుంఠానికి వెళ్లే సమయం వస్తుంది. హనుమంతుడు తనను వెళ్లనివ్వడని తెలిసి శ్రీరాముడు తన ఉంగరాన్ని ఒక పుట్టలో జారవిడుస్తాడు. ఆ ఉంగరం తెచ్చేందుకు హనుమంతుడు పుట్టలోకి వెళ్లడం, అలా వెళ్తూ పాతాళలోకం చేరుకుంటాడు.అక్కడ వాసుకి హనుమంతుడికి దారి చూపించడం జరుగుతుంది. హనుమంతుడికి పాతాళలోకంలో అనేక ఉంగరాలు కనిపిస్తాయి. వీటిలో శ్రీరాముడి ఉంగరం ఏదని వాసుకిని హనుమంతుడు అడగగా..ఇవన్నీ



శ్రీరాముడివే అని వాసుకి చెబుతుంది. ఈ కథ వాయిస్ ఓవర్ వస్తుండగా...ఆరంభం టీజర్ లో జైలు, ఒక కేసు వివరాలు, ఇతర క్యారెక్టర్స్, జరగనివి జరిగినట్లు అనిపించే డెజావు ఏంటి అనే అంశాలు చూపించారు. ఇవన్నీ టీజర్ పై ఆసక్తిని కలిగిస్తున్నాయి. త్వరలోనే ఈ సినిమాను థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మూవీ టీమ్ ప్లాన్ చేస్తున్నారు

### అనుష్క, క్రిష్ ప్రాజెక్ట్కి

# ఇంట్రెస్టింగ్ టైటిల్?



టాలీవుడ్ మంచి క్రేజ్ అండ్ మార్కెట్ ఉన్నటువంటి స్టార్ హీరోయిన్స్ లో అనుష్క శెట్టి కూడా ఒకరు. మరి అనుష్క కొంత గ్యాప్ అనంతరం చేసిన చిత్రం మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి తో సాలిడ్ కం బ్యాక్ అందుకోగా ఈ చిత్రం అనంతరం తన నెక్స్ట్ సినిమా కోసం మళ్లీ ఎలాంటి కంగారు తీసుకోకుండా స్లో గానే మరో ప్రాజెక్ట్ ఓకే చేసినట్టుగా టాక్ వచ్చింది.మరి దర్శకుడు క్రిష్ జాగర్లమూడితో తన నెక్స్ట్ సినిమా ఉండగా ఈ సినిమాకి ఇంట్రెస్టింగ్ టైటిల్ లాక్ అయ్యినట్టుగా బజ్ వినిపిస్తుంది. దీని ప్రకారం ఈ చిత్రానికి మేకర్స్ శీలావతి అనే టైటిల్ ని లాక్ చేసినట్టుగా తెలుస్తుంది. దీనితో క్రిష్ అనుష్కతో మంచి ఆసక్తికర సబ్జెక్టునే చేయబోతున్నారని అనిపిస్తుంది. మరి ఈ చిత్రంలో తమిళ నటుడు విక్రమ్ ప్రభు అనుష్క సరసన నటించనుండగా ఈ సినిమా షూటింగ్ అతి త్వరలోనే మొదలు కానుంది.

### ఆ ఒక్కటీ అడక్కు

# ఫస్ట్ లుక్ గ్లింప్స్



అల్లరి ఈజ్ బ్యాక్. అల్లరి నరేష్ తన గత కొన్ని సినిమాలలో కొన్ని సీరియస్ సబ్జెక్టను ప్రయత్నించి తన బిగ్గెస్ట్ ఫోర్ట్ - కామెడీకి తిరిగి వచ్చారు. తన 61వ సినిమా కోసం డెబ్యు డైరెక్టర్ మల్లి అంకంతో చేతులు కలిపారు. అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. భరత్ లక్ష్మీపతి సహ నిర్మాత.

ఈ రోజు, మేకర్స్ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్, గ్లింప్స్ విడుదల చేసారు. అల్లరి నరేష్ ఫాదర్ ఈవీవీ సత్యనారాయణ కెరీర్ లో ఎపిక్ హిట్ గా నిలిచిన చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు', ఈ పేరుని ఈ చిత్రానికి టైటిల్ గా పెట్టారు. అల్లరి నరేష్ పాత్రను పరిచయం చేయడంతో పాటు, సినిమా ప్రిమైజ్ ని గ్లింప్స్ ఆసక్తికరంగా పరిచయం చేసింది

అల్లరి నరేష్ పాత్ర పేరు గణ, అతని పెళ్లి గురించి కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారు అడుగుతారు. టైటిల్ను రివిల్ చేస్తూ ఆ ఒక్కటీ అడక్కు అని వారికి సమాధానమిచ్చాడు. పెళ్లి అనేది పాన్ ఇండియా సమస్య అని చెప్తాడు, అయితే సినిమా తెలుగులో మాత్రమే విడుదల అవుతుంది. టైటిల్ లాగే, గ్లింప్స్ హిలేరియస్ గా నవ్వులుపూయించింది.

ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో వెన్నెల కిషోర్, జామీ లీవర్, వైవా హర్ష, అరియానా గ్లోరీ ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.అబ్బూరి రవి రైటర్, సూర్య డీవోపీగా పని చేస్తున్న ఈ చిత్రానికి గోపి సుందర్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ చిత్రానికి చోటా కె ప్రసాద్ ఎడిటర్ కాగా, జె కె మూర్తి ఆర్ట్ డైరెక్టర్.

ఈ చిత్రాన్ని మార్చి 22, 2024న విడుదల చేస్తున్నట్లు గ్లింప్స్ ద్వారా మేకర్స్ అనౌన్స్ చేశారు.

### మంటలు పుట్టిస్తున్న

# మలయాళీ భామ



రెడ్ డ్రెస్ లో మంటలు పుట్టిస్తోంది మలయాళి ముద్దుగుమ్మ మాళవిక మోహన్. వాలెంటైన్ డే సందర్భంగా అమ్మడు తన ఎద సౌందర్యం చూపిస్తూ షేర్ చేసిన పిక్స్ పై నెటిజన్లు మనసు పారేసుకుంటున్నారు మాళవిక మోహనన్ ప్రస్తుతం తెలుగుతోపాటు తమిళ, మలయాళీ చిత్రాల్లో నటిస్తూ సూపర్ బిజీగా ఉన్నారు. ఈ భామ ప్రస్తుతం తెలుగులో ప్రభాస్ హీరోగా వస్తోన్న రాజా సాబ్ లో హీరోయిన్గా చేస్తోంది. ఇక అది అలా ఉంటే మాళవిక తాజాగా కొన్ని ఫోటోలను పంచుకున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన పిక్స్ వైరల్ అవుతున్నాయి.ఇక మాళవి తెలుగు సినిమా రాజా సాబ్ విషయానికి వస్తే.. ఈ సినిమాలో ప్రభాస్ ( ) హీరోగా నటిస్తుండగా మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. హార్రర్ కామెడీ జానర్లో వస్తున్న ఈ సినిమాపై లేటెస్ట్గా ఓ ఖతర్నాక్ అప్ డేట్ వచ్చింది. సంక్రాంతి కానుకగా ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ను టీమ్ విడుదల చేసింది టీమ్.

# పొట్టేల్ నుండి పవర్ ఫుల్ మాస్ సాంగ్ వవ్వరే విడుదల



గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమాల్లో ఫ్రెష్ నెస్ , హానెస్టీ ఉంటుంది. పల్లెటూరి వాతావరణంలో జరిగే సినిమాల్లో ఎమోషన్స్ పండితే అద్భుతాలు సృష్టిస్తాయి. సాహిత్ మోత్ఖూరి దర్శకత్వం వహించిన పొట్టేల్ గ్రామీణ నేపథ్యంలో కొత్త కాన్సెప్ట్తో తెరకెక్కుతున్న చిత్రం. ఈ సినిమా ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్కి మంచి స్పందన లభించగా, మొదటి సింగిల్ నాగిరో చార్ట్బస్టర్గా నిలిచింది. ఈ పాట సినిమాలోని రొమాంటిక్ లేయర్ని ఆవిష్కరించింది.

మ్యూజికల్ జర్నీలో భాగంగా రెండో సింగిల్ వవ్వరేతో ముందుకు వచ్చారు మేకర్స్. శేఖర్ చంద్ర స్వరపరిచిన వవ్వరే మాస్ ని కట్టిపడేసి పాట. థంపింగ్ బీట్లతో ఒక రూరల్ , మాస్ నంబర్ను స్కోర్ చేసారు. కాసర్ల శ్యామ్ తన అద్భుతమైన లిరిక్స్ తో విలేజ్ బ్యూటీ ని వర్ణించారు, ఆస్కార్-విన్నింగ్ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తన పవర్ ఫుల్ వాయిస్ తో ఇంపాక్ట్ పెంచాడు. యువ చంద్ర కృష్ణ పల్లెటూరి పాత్రలో పర్ఫెక్ట్ అనిపించుకున్న పాటలో తన డ్యాన్స్ స్కిల్స్ చూపించాడు.నిసా ఎంటర్టైన్మెంట్స్పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞా సన్నిధి క్రియేషన్స్పై సురేష్ కుమార్ సడిగే నిర్మిస్తున్న ఈ చిత్రంలో అనన్య నాగళ్ల కథానాయిక. మోనిష్ భూపతి రాజు సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్, నార్ని శ్రీనివాస్ ఆర్ట్ డైరెక్టర్.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**